www.prajanaava.in

Telugu Daily

ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు: 08 వెల : రూ.5.00

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి! వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

✆ : 99484 33277 / 7288825681

published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar | హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 145 | గురువారం | 07.11.2024

అమెరికాలో ట్రంప్ 2.0

- అధ్యక్ష ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ
- స్వింగ్ రాష్ట్రాల్లో రిపబ్లికన్ పార్టీ హవా
- పాపులర్ ఓటు కూడా ట్రంప్‌కే
- 47వ యూఎస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక
- వైస్ ప్రెసిడెంట్‌గా తెలుగింటి అల్లుడు జేడీ వాన్స్
- అమెరికన్లకు సువర్ణ యుగం : ట్రంప్

ధాన్యం కొనుగోళ్లలో సర్కార్ విఫలం

మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

- టైంకు కొనుగోళ్ల కేంద్రాలు తెరవక.. దళారులకు అమ్ముకొని రైతులు నష్టపోతున్నరని ఆవేదన
- ఇది రైతు ప్రభుత్వం కాదు.. రాబందుల ప్రభుత్వమని ఫైర్
- విద్యార్థులు ఆస్పత్రి పాలవ్వడం బాధ కలిగిస్తోంది
- మంచిర్యాల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై హరీశ్‌రావు ట్వీట్

మిగతా 2లో..

ప్రజానావ, సిద్దిపేట

ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. బుధవారం ఆయన సిద్దిపేట మండలం రాఘవపూర్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ.. చేతలు గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం

చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ఈ నెల 14న ఫేజ్–2 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేస్తాం
- వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనమవుతాయి
- గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా డయల్ 100కు ఫోన్ చేసి చెప్పాలి
- విద్యార్థులకు సీఎం సూచన
- డైట్ ఛార్జీల పెంపుపై సెక్రటేరియట్‌లో సీఎంను కలిసి కృతజ్ఞతలు చెప్పిన గురుకుల విద్యార్థులు
- రాజ్ భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో రేవంత్ రెడ్డి భేటీ
- కుల గణన వివరాలను గవర్నర్‌కు వివరించిన ముఖ్యమంత్రి

02

సర్పంచుల నిరసనలను

ప్రభుత్వం పట్టించుకోదా?

- కాంగ్రెస్ మేని ఫెస్టోను ఫాలో అవ్వట్లేదు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

02

- కటింగ్ పేరిట రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు
- ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరగాలి
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్

మేఘా కాంట్రాక్ట్ రద్దు

- కేశవాపురం రిజర్వాయర్ డిజైన్ క్యాన్సిల్
- జీవో జారీ చేసిన మున్సిపల్ శాఖ
- ప్రభుత్వ నిర్ణయంతో ఆదా కానున్న రూ. 2 వేల కోట్లు
- అదే ప్రతిపాదనతో గోదావరి ఫేజ్-2 స్కీమ్‌కు ప్రతిపాదన

02

కేటీఆర్‌కు నోటీసులు?

- ఫార్ములా- ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ఏసీబీ దూకుడు
- రెగ్యులర్ ఎంక్వయిరీ మొదలు పెట్టిన అధికారులు
- రూ. 55 కోట్ల విదేశీ సంస్థలకు చెల్లించినట్లు గుర్తింపు
- దీనికి ఎలాంటి అప్రూవల్స్ లేవని తేలిన పరిస్థితి
- ఈ కేసుతో సంబంధం ఉన్నవారందరికీ నోటీసులు ఇచ్చేందుకు ఆఫీసర్లు రెడీ
- నిధుల మళ్లింపుపై ఇప్పటికే అర్వింద్ కుమార్‌కు మెమో
- ఆయన నోరు తెరిస్తే కేటీఆర్‌కు కూడా నోటీసులిచ్చే ఛాన్స్

02

రాష్ట్రంలో కులగణన స్టార్ట్

- జీహెచ్ఎంసీ ఆఫీస్‌లో సర్వే ప్రారంభించిన మంత్రి పొన్నం
- ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్లు వేస్తున్న ఎన్యూమరేటర్లు
- ఈనెల 9 నుంచి 75 ప్రశ్నలతో వివరాలు సేకరణ
- విధుల్లో 80 వేల మంది ఎన్యూమరేటర్లు, 10 మంది అబ్జర్వర్లు
- కుల గణన కార్యక్రమం విప్లవాత్మకం డిప్యూటీ సీఎం భట్టి

02

రాష్ట్రంలో నిలిచిపోయిన మద్యం సరఫరా

- సాఫ్ట్‌వేర్‌లో సాంకేతిక సమస్యతో లిక్కర్ సప్లయ్‌కు బ్రేకులు
- సర్వర్ హ్యాంగ్‌తో డీలర్లు మద్యం తెచ్చుకోలేని పరిస్థితి
- సర్వర్‌ను రీస్టోర్ చేసేందుకు అబ్కారీ శాఖ అధికారులు ప్రయత్నం

02

ఎన్సీపీ మ్యానిఫెస్టో విడుదల

100 రోజుల్లోనే కొత్త మహారాష్ట్ర విజన్ అందజేత

బారామతి ఎన్నికల ప్రచారంలో అజిత్ పవార్

02

02

సైబర్ నేరాలు 24% పెరిగినయ్

- విద్యావంతులే ఎక్కువగా మోసపోతున్నరు
- డిజిటల్ అరెస్టులు ఆందోళన కలిగిస్తున్నయ్
- సీపీ సీవీ ఆనంద్

డబ్బులిచ్చి తల్లిని తీసుకెళ్లండి!

02

- కొడుకు పైసలు ఇయ్యలేదని తల్లిని తీసుకెళ్లిన కాంట్రాక్టర్
- కొద్దిరోజులగా మహారాష్ట్ర కాంట్రాక్టర్, కొడుముంజ మేస్త్రీకి మధ్య డబ్బుల పంచాయితీ
- మహారాష్ట్ర నుంచి మేస్త్రీ ఇంటికి వచ్చి వాగ్వాదం
- అనారోగ్యంతో ఉన్న తల్లిని బలవంతంగా తమతో తీసుకెళ్లిన వైనం
- సిరిసిల్ల జిల్లాలో అమానవీయ ఘటన

సర్పంచుల నిరసనలను ప్రభుత్వం పట్టించుకోదా?

ప్రజానావ, హైదరాబాద్:

కాంగ్రెస్ తన మేనిఫెస్టోను ఫాలో అవ్వడం లేదని, సర్పంచులు నిరసనలు తెలుపుతున్న పట్టించుకోవడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్రంలోని మాజీ సర్పంచులు గత కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన కాంగ్రెస్ పై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్.. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో 73వ, 74వ రాజ్యాంగ సవరణల ప్రకారం, స్థానిక సంస్థల మూడంచెల వ్యవస్థకు బాధ్యతలు, నిధులు, స్థానిక అభివృద్ధి పనుల నిర్వహణను అప్పగించడం ద్వారా వాటి గత వైభవంతో పునరుజ్జీవింపబడుతుందని చెప్పినట్లు గుర్తు చేశారు. కానీ సర్పంచ్‌లు నిరసనలు తెలుపుతున్నా స్థానిక సంస్థలను పట్టించుకోవడం లేదని కేంద్ర మంత్రి ఆరోపించారు.

మేఘా కాంట్రాక్ట్ రద్దు

ప్రజానావ, ఖైరతాబాద్:

గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ టెండర్ల విషయంలో కాంగ్రెస్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నది. 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం ప్రాజెక్టును డిజైన్ చేసిన విషయం తెలిసిందే. మేఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం బుధవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవాపురం రిజర్వాయర్.. అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

అదే ఖర్చుతో గోదావరి ఫేజ్-2 స్కీమ్‌ను...

అయితే 2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు చేపట్టలేమని, 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మేఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటి వరకు పనులు చేపట్టని కారణంగా మేఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే ఖర్చుతో గోదావరి ఫేజ్ 2 స్కీమ్‌ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డు అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు తెలుస్తోంది.

సైబర్ నేరాలు 24 శాతం పెరిగినయ్

ప్రజానావ, ఖైరతాబాద్:

ఈ ఏడాది సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయని హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబు హాక్ 2.0 పేరుతో సైబర్ సెక్యూరిటీ సమ్మిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మాట్లాడారు. రాష్ట్రంలో 36 రకాల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్టులు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతులే నేర స్థుల ఉచ్చులో చిక్కుకుని మోసపోతున్నారన్నారు. ఇటీవలే 28 మంది సైబర్ నేరగాళ్లను రాజస్థాన్‌లో అరెస్టు చేశారని గుర్తుచేశారు. వారంతా దేశ వ్యాప్తంగా 243 కేసుల్లో నిందితులుగా ఉన్నారని చెప్పారు.. 28 కేసులు తెలంగాణలోనే ఉన్నాయన్నారు. 'సుదూర ప్రాంతాల్లో కూర్చుని సైబర్ నేరస్థులు నేరాలకు పాల్పడుతున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి వారిని అరెస్టు చేయడం సవాళ్లతో కూడుకున్న పని. అరెస్టు చేయడానికి వెళ్లిన సమయంలో స్థానికులు దాడులకు పాల్పడుతున్నారు. చాలా సవాళ్ల మధ్య సైబర్ నేరస్థులను తెలంగాణ పోలీసులు పట్టుకువస్తున్నారు. ఈ సంవత్సరం రూ.35.8 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చాం' అని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

రాష్ట్రంలో కులగణన స్టార్ట్

ప్రజానావ, ఖైరతాబాద్:

రాష్ట్ర వ్యాప్తంగా కులగణన ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. రేపటి వరకు రోజులపాటు తొలుత కుటుంబాలను గుర్తించే పనిలో ఉన్నారు. ఇంటింటికి వెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లు అతికిస్తున్నారు. ఈ నెల 9న వివరాలు నమోదు చేస్తామని సమగ్ర కుటుంబ సర్వేలో ఏయే అంశాలు చెప్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వే కోసం 80 వేల మంది ఇన్యుమరెటర్లు, 18 వేల మంది సూపర్ వైజర్లకు శిక్షణ పూర్తి అయ్యింది. గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వే కోసం 18, 723 మంది ఇన్యుమరెటర్లు, 1870 మంది సూపర్ వైజర్లను ప్రభుత్వం నియమించింది.

ఈ డేటా ఆధారంగానే..

తొలుత కుటుంబాల గుర్తింపు పూర్తైన తర్వాత ఈనెల 9 నుంచి 75 ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరిస్తారు. కుటుంబాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాలను నమోదు చేస్తారు. ప్రధాన ప్రశ్నలు 56, ఉప ప్రశ్నలు 19 కలిపి మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేస్తారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు అందరి మొబైల్ నంబరు సేకరిస్తారు. కులంతో పాటు ఆ కులాన్ని ఇతర పేర్లతో పిలిస్తే వాటిని కూడా రాసుకుంటారు. ప్రజల నుంచి సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచాలని ఎన్యుమరేటర్లకు ప్రభుత్వం స్పష్టం చేసింది. వివరాలన్నీ ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ప్రణాళిక శాఖకు పంపిస్తారు. ఈ నెలాఖరు వరకు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు, రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేసేలా ఈ డేటాను వినియోగించుకోనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అదేవిధంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఎంత ఉండాలో ఈ డేటా ఆధారంగానే ఖరారు చేయనున్నారు.

న్యాయం కోసం ప్రయత్నంలో భాగంగా ఈ సర్వే : భట్టి విక్రమార్క

కుల గణన కార్యక్రమం విప్లవాత్మక కార్యక్రమమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమాజంలో అనేక అంశాలపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయం కోసం ప్రయత్నంలో భాగంగా ఈ సర్వే జరుగుతుందన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల, మత, విద్యా, వ్యవసాయం ఇలా అనేక అంశాలపై సమాచార సేకరణను భవిష్యత్తులో ఉపయోగపడేలా సమాచారం నిక్షిప్తంగా ఉంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం దేశానికి మార్గదర్శిగా ఉంటుందన్నారు. సర్వేకు సహకరించాలని ప్రగతిశీల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు. సమస్యలు లేకుండా 150 ఇళ్లు మాత్రమే ప్రతి 10 మంది ఎన్యుమారెటర్లకు అప్పగించామన్నారు. అలాగే ఒక పర్యవేక్షణ అధికారికి బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు.

ధాన్యం కొనుగోళ్లలో సర్కార్ విఫలం

(మొదటిపేజీ తరువాయి)

ఈ సీజన్ లో 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని గొప్పగా ప్రకటించినా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలను సమయానికి ప్రారంభించకపోవడం.. ధాన్యం కొనుగోళ్లు జరపక పోవడంతో అన్నదాతలు దళారులకు వరి ధాన్యం అమ్ముకొని నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నట్లు గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అసమర్థత వల్ల రైతులు నష్ట పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతు ప్రభుత్వం కాదని రాబందుల ప్రభుత్వం అని మండిపడ్డారు. యాసంగి, వానాకాలం సంబంధించి ఎకరానికి రూ.15వేల చొప్పున రైతు భరోసా సాయం అన్నదాతల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్టు, బతుకమ్మ చీరలు, రెండు నెలల పింఛన్లు, రైతు బంధు ఎగ్గొట్టిన పుణ్యాత్ముడు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హామీల అమలు కోసం బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. వ్యవసాయానికి 15 గంటల కరెంట్ సైతం ఇవ్వడం లేదన్నారు. రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మా రెడ్డి రవీందర్ రెడ్డి, వేలేటి రాధ కృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్...

వాంకిడి ఘటన మరవకముందే మరో దారుణం జరిగిందని, ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడదా అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు అన్నారు. పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన.. ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఘటనకు సంబంధించిన దృష్యాలను పోస్ట్ చేశారు. మంచిర్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరో ఘటన జరగటం దారుణమని మండిపడ్డారు. 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన ఘటన బాధ కలిగిస్తున్నదని, పదేపదే ఇలాంటి ఘటన జరుగుతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం శోచనీయమని అన్నారు. అసలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో ఏం జరుగుతున్నదని, విద్యార్థుల ప్రాణాలంటే ప్రభుత్వానికి పట్టింపు లేదా?, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం కూడా ప్రభుత్వానికి చేతకావడం లేదా? అని నిలదీశారు. చదువుకోవడానికి పాఠశాలలకు వెళ్తే ప్రాణాలు కోల్పోయే దౌర్భాగ్య పరిస్థితి రావడం అత్యంత హేయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కారణాలు చెబుతూ తప్పించుకోవడం వల్ల ప్రయోజనం లేదని, విద్యార్థుల ప్రాణాల పట్ల కార్యాచరణ ప్రకటించాలని, గురుకులాల్లో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

అమెరికాలో ట్రంప్ 2.0

వాషింగ్టన్:

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. తాజాగా విస్కాన్సిన్‌లో గెలుపుతో మేజిక్ ఫిగర్ (270)ను దాటి 277 ఎలక్టోరల్ ఓట్లతో జయకేతనం ఎగురవేశారు. ఇంకా మూడు రాష్ట్రాల్లో ట్రంప్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఆయనకు ఇంకా దాదాపు 30కు పైగా ఎలక్టోరల్ ఓట్లు దక్కే అవకాశం ఉంది. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లోని జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాలను సొంతం చేసుకున్నారు. దీంతో పాటు మరో మూడు స్వింగ్ స్టేట్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. 277 ఎలక్టోరల్ ఓట్లతో ఆధిక్యంలో ట్రంప్ కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన జార్జియా, పెన్సిల్వేనియా, నార్త్ కరోలినా, కాన్సస్, అయోవా, మోంటానా, యుటా, నార్త్ డకోటా, వయోమింగ్, సౌత్ డకోటా, నెబ్రాస్కా, ఓక్లహోమా, టెక్సాస్, ఆర్కాన్సాస్, లూసియానా, ఇండియానా, కెంటకీ, టెన్నెసీ, మిస్సోరి, మిసిసిపి, ఒహాయో, వెస్ట్ వర్జీనియా, అలబామా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా, ఐడహో, విస్కాన్సిన్ రాష్ట్రాలను సొంతం చేసుకున్నారు. అత్యంత కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లో జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా రిపబ్లికన్ల వశమయ్యాయి. నెవడా, మిషిగన్, అరిజోనాలో మాత్రం ట్రంప్ ముందంజలో దూసుకెళ్తున్నారు. ఇక, అమెరికా ఎన్నికల ఫలితాల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ 224 ఎలక్టోరల్ సీట్లను కైవసం చేసుకున్నారు. కాలిఫోర్నియా, ఓరెగన్, వాషింగ్టన్, న్యూ మెక్సికో, వర్జీనియా, ఇల్లినోయి, న్యూజెర్సీ, మేరీల్యాండ్, వెర్మాంట్, న్యూయార్క్, కనెక్టికట్, డెలవేర్, మసాచుసెట్స్, రోడ్ ఐల్యాండ్, కొలరాడో, హవాయి, న్యూహ్యాంప్‌షైర్, మిన్నెసోటా, డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియాను సొంతం చేసుకున్నారు.

అమెరికన్లకు సువర్ణ యుగం...

అమెరికా ఇలాంటి విజయం ఎన్నడూ చూడలేదని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈ రాజకీయ మార్పు మన దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు దోహదం చేస్తుందని అన్నారు. అమెరికన్లకు సువర్ణ యుగం రాబోతుందని, ఈ ఎన్నికల యుద్ధంలో రిపబ్లికన్లు పోరాడారని వ్యాఖ్యానించారు. తన మద్దతుదారులు చప్పట్లతో అభినందనలు తెలుపుతుండగా సతీమణి మెలానియా, చిన్న కుమారుడు బారన్‌తో కలిసి ట్రంప్ వేదిక పైకి వచ్చారు. అనంతరం ఆయన ప్రసంగించారు. 'ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమం. అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని మనం దక్కించుకున్నాం. ఈ సందర్భంగా దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇకపై ప్రతిక్షణం మీ కోసం, మీ కుటుంబం కోసం పోరాటం చేస్తాను. మనల్ని విమర్శించేవారిని వారి విమర్శలు తప్పని నిరూపించారు. ఎవరూ సాధ్యం కాదనుకున్న అడ్డంకులను అధిగమించాం. ఈ విజయానికి తోడ్పాటు అందించి, కష్టపడి పనిచేసిన వారికి తగిన ప్రతిఫలం ఉంటుంది. యుద్ధాలను ఆపి, అమెరికాను గ్రేటెస్ట్‌గా మార్చడానికి కావాల్సిన అన్ని ప్రయత్నాలు చేస్తాను. రాబోయే రోజుల్లో సరిహద్దుల సమస్యను పరిష్కరించనున్నాం. ప్రజలు చట్టబద్ధంగా దేశంలోకి రావాలి. కాబోయే ఉపాధ్యక్షుడు వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్‌కు అభినందనలు' అని చెప్పారు.

పోరాటాన్ని ఎప్పటికీ ఆపను : జేడీ వాన్స్

ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ పోటీ చేసి విజయ ఢంకా మోగించారు. ఇంత గొప్ప విజయం సాధించిన నేపథ్యంలో జేడీ వాన్స్ 'థాంక్యూ' అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అమెరికా ఉపాధ్యక్షుడిగా తన విజయాన్ని సుసాధ్యం చేసిన తన భార్యకు, దేశానికి ఈ స్థాయిలో సేవలందించేందుకు అవకాశం కల్పించిన ట్రంప్‌నకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అలాగే, అమెరికా ప్రజలు తన పట్ల ఉంచిన విశ్వాసానికి థాంక్స్ చెబుతూ.. 'మీ అందరి కోసం పోరాటాన్ని ఎప్పటికీ ఆపను' అని పేర్కొన్నారు.

కంగ్రాట్స్ మై ఫ్రెండ్ : ప్రధాని మోదీ

ట్రంప్‌నకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. కంగ్రాట్స్ మై ఫ్రెండ్ అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు తగ్గట్టుగా.. భారత్‌యూఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కలిసిపనిచేద్దాం. ప్రపంచ శాంతి, సుస్థిరత్వం, శ్రేయస్సు కోసం పాటుపడదాం' అని ఆ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే గతంలో పలు వేదికల్లో ఇద్దరు కలిసి దిగిన చిత్రాలను పంచుకున్నారు.

రాష్ట్రంలో నిలిచిపోయిన మద్యం సరఫరా

ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :

తెంగాణవ్యాప్తంగా అన్ని మద్యం డిపోలలో లిక్కర్ సరఫరా నిలిచిపోయింది. వైన్ షాపులకు మద్యం సరఫరా చేసేందుకు రూపొందించిన సాఫ్ట్‌వేర్‌లో సాంకేతిక సమస్యలే ఇందుకు కారణం. ఫలితంగా సర్వర్ స్తంభించి రాష్ట్రం మొత్తం లిక్కర సప్లైకు బ్రేకులు పడ్డాయి. దీంతో డీడీలు కట్టి డిపోలకు వెళ్లిన డీలర్లు సర్వర్ హ్యాంగ్ అయిందన్న సమాచారంతో మద్యం తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. చాలాకాలంగా రాష్ట్రంలో మద్యం సరఫరా పూర్తిగా ఆన్ లైన్ విధానం ద్వారానే జరుగుతోంది. డీలర్లకు వేగంగా లిక్కర్ సరఫరాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా డిపోల వద్ద ఎంత సరుకు ఉంది, డీలర్లు ఎంత తీసుకెళ్లారో స్పష్టంగా తెలిసేందుకు అధికారులు ఆన్‌లైన్ విధానం తీసుకొచ్చారు. పూర్తి పారదర్శకంగా ఉన్న ఈ పద్ధతి అటు అధికారులకు, ఇటు డీలర్లకు ఉపయోగకరంగానే ఉంది. అయితే ఇప్పుడు అకస్మాత్తుగా సాంకేతిక లోపంతో సర్వర్ హ్యాంగ్ కావడంతో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను వేగంగా పరిష్కరించాలని అబ్కారీ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. వీలైనంత త్వరగా సర్వర్‌ను రీస్టోర్ చేసే పనుల్లో ఉన్నారు. రాత్రి లోపు సమస్య పరిష్కారమవుతుందని అధికారులు చెబుతున్నారు. సర్వర్ సమస్య వల్ల ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో మద్యం సమస్య రాకపోయినా, రాత్రి వరకు ఇదే పరిస్థితి వస్తే మాత్రం మందు బాబులకు కష్టకాలమేనని తెలుస్తోంది. స్టాక్ తక్కువగా ఉన్న చోట్ల డిమాండ్ పెరిగి బ్లాక్ మార్కెట్ పెరిగే ప్రమాదం ఉంది. అయితే సమస్య అంతవరకు రాకుండా వీలైనంత త్వరగా రాత్రి వరకు ఆన్‌లైన్ విధానాన్ని తిరిగి పునరుద్ధరిస్తామని అధికారులు చెబుతున్నారు.

ఎన్సీపీ మ్యానిఫెస్టో విడుదల

ముంబై :

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీ మ్యానిఫెస్టో విడుదల చేసింది. బారామతిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే కొత్త మహారాష్ట్ర విజన్‌ను అందజేస్తామని అజిత్ పవార్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, వ్యవసాయ సదుపాయాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సునీల్ తట్కరే ముంబయిలో వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ గోండియాలో మ్యానిఫెస్టోను విడివిడిగా ఆవిష్కరించారు. 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ప్రస్తుతం భాజపా, శివసేన, ఎన్సీపీలతో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ), శివసేన (యూబీటీ)లతో కూడిన ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి ప్రయత్నిస్తోంది.

నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం

ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులు చదవుతోపాటు స్కిల్స్ పెంపొందించుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. రెండో విడత ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఈనెల 14న మంజూరు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదే రోజున 15 వేల మందితో కార్యక్రమం చేపట్టనున్నట్లు సీఎం తెలిపారు. వైరా, మధిర నియోజకవర్గానికి చెందిన గురుకుల విద్యార్థులు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన చదువు అందించడమే తమ లక్ష్యమని, అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనులను వచ్చే విద్యా సంవత్సరంలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కులగణన సర్వే చేస్తోందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 21వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడంతో పాటు.. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. చదువుతో పాటు నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని. అందుకే విద్యార్థి, నిరుద్యోగుల కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు సీఎం వివరించారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. చదువుతో పాటు విద్యార్థులను క్రీడల్లోనూ ప్రోత్సహించేలా ప్రయత్నిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనమవుతాయని, గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా డయల్ 100కు ఫోన్ చేసి చెప్పాలన్నారు.

రాజ్ భవన్‌లో గవర్నర్‌తో భేటీ..

రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో బుధవారం నుంచి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే తీరును గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

డబ్బులిచ్చి తల్లిని తీసుకెళ్లండి!

- కొడుకు పైసలు ఇయ్యలేదని తల్లిని తీసుకెళ్లిన కాంట్రాక్టర్
- కొద్దిరోజులగా మహారాష్ట్ర కాంట్రాక్టర్, కొడుముంజ మేస్త్రీకి మధ్య డబ్బుల పంచాయితీ
- మేస్త్రీ ఇంటికి వచ్చి వాగ్వాదానికి దిగిన మహారాష్ట్ర వ్యక్తులు
- అనారోగ్యంతో ఉన్న తల్లిని బలవంతంగా తమతో తీసుకెళ్లిన వైనం
- సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలో అమానవీయ ఘటన
- కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు
- మహారాష్ట్రకు బయల్దేరిన ప్రత్యేక పోలీస్ బృందం

ప్రజానావ, వేములవాడ:

తీసుకున్న డబ్బులివ్వడం లేదని మహారాష్ట్రకు చెందిన ఓ కాంట్రాక్టర్ బరితెగించాడు. ఏకంగా మేస్త్రీ తల్లిని బలవంతంగా తమ వెంట తీసుకెళ్లడం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ అమానవీయ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. వివరాల్లోకి వెళ్తే.. వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామానికి చెందిన పల్లపు శ్రీను అనే వ్యక్తి బండ పని మేస్త్రీగా పనిచేస్తున్నాడు. మహారాష్ట్రకు చెందిన లాలు దేవకర్ అండ్ టీం కర్ణాటకలో చెరుకు తోటలను కోసే పనులను కాంట్రాక్టు తీసుకున్నారు. ఇందుకోసం కూలీలు అవసరం ఉండగా.. శ్రీను, అతడి సోదరుడిని సంప్రదించారు. ప్రస్తుతం శ్రీను, అతని సోదరుడు చత్తీస్‌గఢ్‌లో కూలీ పనులు చేస్తున్నారు. అయితే లాలు దేవకర్ కు సంబంధించి కర్ణాటకలోని చెరుకు తోట కొట్టడానికి కావాల్సిన లేబర్ లను పురమాయించేందుకు చత్తీస్‌గఢ్ కు చెందిన కూలీలతో శ్రీను ఒప్పందం కుదిర్చాడు. దీనికి మధ్య వర్తిత్వంగా శ్రీను వ్యవహరించాడు. ఇందుకోసం లాలు దేవకర్ రూ. 3.80 లక్షలను కూలీలకు చెల్లించాడు. కానీ కూలీలు పనులకు రాకపోవడంతో లాలు దేవకర్ కు, కొడుముంజకు చెందిన శ్రీను, అతడి సోదరునికి మధ్య వివాదం చోటుచేసుకుంది. తన డబ్బులు తిరిగ

నేడు ఉచిత చేప పిల్లల విడుదల

జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య

ప్రజానావ, సిరిసిల్ల:

జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మిడ్ మానేర్ పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి వద్ద నీటిలో ఉచిత చేప పిల్లలను విడుదల చేయనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 70 నుంచి 100 మి.మీ పొడవు గల చేపలను నీటిలోకి వదలనున్నారు.

స్కానింగ్ సెంటర్ల తనిఖీ

ప్రజానావ, సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎం వసంతరావు ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ ఓ డా.అంజలి ఆఫ్రెడ్ ముస్తాబాద్ మండలంలోని స్కానింగ్ సెంటర్లను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏ విధమైన సైగలు, బొమ్మలు, ఇతర పద్ధతుల్లో పుట్టబోయే బిడ్డ గురించి వివరాలు తెలియజేయకూడదన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం రూ.10వేల జరిమానాతో పాటు మూడేళ్ల జైలు శిక్ష, డాక్టర్ యొక్క పట్టా రద్దు సిఫారసు చేయబడుతుందని హెచ్చరించారు. ఆమె వెంట డిప్యూటీ డెమో రాజ్ కుమార్, హెచ్ఈ బాలయ్య , సీహెచ్ఓ బాలచంద్రం పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటింటి సర్వే

ప్రజానావ, జగిత్యాల:

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే బుధవారం ప్రారంభం కానుంది. జిల్లాలో సర్వేకు కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. జిల్లాలో 5 పట్టణాలు, 20 మండలాలు ఉండగా 3,16,621 నివాసాలున్నాయి. ప్రతి మండలానికి జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించారు.

పకడ్బందీ ప్రణాళిక

జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ పట్టణాల్లో 80,188 నివాసాలుండగా గ్రామాల్లో 2,36,432 నివాసాలున్నాయి. సర్వే కోసం 2110 గణకులను నియమించారు. వీరిలో 37 మంది ఆశా వర్కర్లు, 289 మంది అంగన్‌వాడీ వర్కర్లు, 8 మంది బిల్ కలెక్టర్లు, 38 మంది క్లస్టర్ రిసోర్స్‌పర్సన్లు, 91 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, 51 మంది జూనియర్ అసిస్టెంట్లు, 72 మంది కారోబార్లు, 131 మంది ప్రధానోపాధ్యాయులు, 189 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, 115 మంది రిసోర్స్‌పర్సన్లు, 995 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, 28 మంది వీఓఏలు, 66 మంది డబ్ల్యూవోలు ఉన్నారు. సర్వే పర్యవేక్షించేందుకు 202 మంది సూపర్‌వైజర్లుగా నియమించారు. వారిలో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏఈలున్నారు. ఒక్కో గణకుడు 154 నివాసాల్లో సర్వే చేయాల్సి ఉంటుంది. 154 ఇళ్లను ఒక బ్లాక్‌గా గుర్తించి స్టిక్కర్లు అంటించారు. సర్వే విషయమై ఇప్పటికే గణకులకు శిక్షణ ఇచ్చారు. ప్రతి కుటుంబంలో 56 అంశాలకు సంబంధించిన వివరాలు సేకరించనున్నారు. వీటిలో కుటుంబ యజమాని, సభ్యులు, వృత్తి, విద్య, ఆదాయం, నివాసం విస్తీర్ణం, తాగునీటి వనరు, అప్పులు, ప్రభుత్వం నుంచి పొందిన ప్రయోజనాలు, వాహనం తదితర వివరాలు ఉంటాయి. తొలి విడత సర్వే ఈనెల 18 వరకు జరగనుంది.

రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

- కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి ఆర్వీ కర్ణన్
- కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచనలు
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

ప్రజానావ, తంగళ్లపల్లి/ సిరిసిల్ల:

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్, ఎన్ హెచ్ ఎం డైరెక్టర్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల, నేరెళ్ల, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల, పెద్ద బోనాల, ముష్టిపల్లి లోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్ వీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు, తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యం కాంటా వేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్ వీ కర్ణన్ మాట్లాడారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. ఆయా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏ సీ ఎస్, డీసీఎంఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఇప్పటికే 248 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. సీసీఐ ఆధ్వర్యంలో దాదాపు ఐదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. వరి, పత్తి పండించిన రైతులు తమ పరిధిలోని కేంద్రాలకు పంట ఉత్పత్తులను తరలించాలని సూచించారు.

స్టాంప్పింగ్ వేయాలి

కొనుగోలు కేంద్రాల నుంచి తరలించి ధాన్యం బస్తాలపై సెంటర్ పేరు సరిగ్గా కనిపించేలా ముద్ర వేయాలని ఆదేశించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాల పై వేసిన స్టాంపు లు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ముందుకు వచ్చే రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయించాలని సూచించారు. ఎవరూ ముందుకు రాకపోతే ప్రత్యామ్నాయంగా ఉన్న గోదాములకు తరలించాలని ఆదేశించారు. రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాభాయ్, తంగళ్లపల్లి తహసిల్దార్ జయంత్ కుమార్, మెప్మా డీఎంసీ రాజేశం, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో గురుకులాలు నిర్వీర్యం

బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్

ప్రజానావ, సిరిసిల్ల:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో పదుల సంఖ్యలో గురుకులాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని గురుకులాల్లో పాముకాటుతో విద్యార్థులు మరణిస్తే.. మరికొన్ని గురుకులాల్లో పురుగుల అన్నం, మెనూ ప్రకారం భోజనం అందించకపోవడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ ఆగ్రమం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం సంక్షేమ హాస్టల్ అంటేనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయపడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఫుడ్ పాయిజన్ తో వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, నిన్నటికి నిన్న కొమురం భీమ్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగిందని పేర్కొన్నారు. ముగ్గురు విద్యార్థులను నిమ్స్ లో చేర్పించగా, ఒక విద్యార్థిని వెంటిలేటర్ పై ఉందన్నారు. 36 మంది రెసిడెన్షియల్ విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని, ప్రభుత్వ నిర్లక్ష్యంతో గిరిజన విద్యార్థునుల ప్రాణం మీదకు తెచ్చిందని మండిపడ్డారు. బడిలో పాఠాలు వినాల్సిన వారు, ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉండడం బాధాకరమన్నారు. గిరిజన మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో గురుకులాల్లో ఏ ఒక్క చిన్న సంఘటన జరగకుండా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, సాంఘిక సంక్షేమ హాస్టళ్లను బలోపేతం చేయడానికి కృషి చేశామన్నారు. తమ ప్రభుత్వ హయంలో కొత్తగా 1023 గురుకులాలు ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను పటిష్ఠం చేసి విద్యార్థుల సంక్షేమంపై దృష్టి పెట్టిందని గుర్తుచేశారు. ఇకనైనా రేవంత్ రెడ్డి దండకం మానేసి విద్యార్థుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని, లేదంటే బీఆర్ ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ సికిందర్, ఎస్ కే బాబా, మెట్టెల సాయి దీపక్, వలబోజు రమణచారి, కనుకుంట్ల వెంకట రమణ, గాజుల మణిదీప్, గుజ్జే తరుణ్, రాచమల్లు మోహన్, ఆశ్వాక్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ భక్తులకు శుభవార్త

ఈ నెల 15న తమిళనాడులోని అరుణాచలానికి ప్రత్యేక బస్సు నడపనున్న ఆర్టీసీ

ప్రజానావ, వేములవాడ:

తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు వేములవాడ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. కార్తిక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 15 న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడపాలని నిర్ణయించింది. నవంబర్ 13 న సాయంత్రం వేములవాడ బస్టాండ్ నుంచి బయల్దేరి కరీంనగర్ కు చేరి అక్కచి నుండి హైదరాబాద్ మీదుగా అరుణాచలం బయల్దేరుతుందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనం, వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం నవంబర్ 14 వ తేదీ రాత్రి అరుణాచలం చేరుకోనుంది. అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత నవంబర్ 15 వ తేదీ సాయంత్రం బయల్దేరి నవంబర్ 16 తేదీ ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నధికి వెళ్తుంది. అక్కడ దర్శనానంతరం కరీంనగర్ కు అదేరోజు సాయంత్రం చేరుకుంటుంది. తరువాత కరీంనగర్ నుంచి వేములవాడ కు రానుంది. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీజీఎస్ ఆర్టీసీ అందిస్తోంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి రూ.4500 గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ ఛార్జీలు, బోర్డర్ టాక్సులు, టోలు టాక్సులు కలుపుకొని నాలుగు దేవస్థానాలతో టూర్ ప్యాకేజీగా అందిస్తుంది. పూర్తి వివరాల కోసం భక్తులు 9959225926, 7382851826, 9440521412 నెంబర్లను సంప్రదించవచ్చని సూచించింది.

ప్రాణాపాయ సమయంలో సీపీఆర్, ఫస్ట్ఎయిడ్ కీలకం

రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్

ప్రజానావ, సిరిసిల్ల:

ప్రమాద సమయాల్లో ప్రాణాపాయం ఉన్న వారిని సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్‌చేసి ప్రాణాలు కాపాడవచ్చని రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలో భాగంగా ప్రధాన రహదారులకు అనుకోని ఉన్న దుకాణాలు, హోటళ్లు పంక్చర్ షాప్, పెట్రోల్ పంపులు నడిపే వారికి సీపీఆర్, ఫస్ట్ఎయిడ్ పై శిక్షణ ఇచ్చి, కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స సమయానికి అందక చాలామంది మరణిస్తున్నరని, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుంది అని.. ఆ గోల్డెన్ అవర్(గంట) సమయంలో సాధ్యమైనంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించడం, హాస్పిటల్ కి తరలించి వారి ప్రాణాలు కాపాడడం ముఖ్యమని తెలిపారు. సోషల్ మీడియాలో చూసి ప్రమాదాలు జరిగినప్పుడు సీపీఆర్, ప్రథమ చికిత్స చేస్తున్నారని, దానివలన ఎక్కువ ప్రమాధాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. దానికోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ వేలేజ్ కమిటీలో భాగంగా జిల్లాలో ప్రధాన రహదారులకు అనుకోని ఉన్న దుకాణాలు, హోటల్‌లు, పంక్చర్ షాప్, పెట్రోల్ పంపులు నడిపే వారికి సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం పలు ప్రమాదాలకు ఎలాంటి ప్రథమ చికిత్సలు అందించాలనేది దానిపై రెనే హాస్పిటల్ కరీంనగర్, శ్రీ లక్ష్మీ నరసింహ హాస్పిటల్ సిరిసిల్ల నుంచి వచ్చిన వైద్య నిపుణులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అంతకుముందు ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందించిన అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట, అమృత హాస్పిటల్ వేములవాడ వారిని, సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఇచ్చిన రెనే హాస్పిటల్ కరీంనగర్, శ్రీ లక్ష్మీ నరసింహ హాస్పిటల్ వారిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ వసంత్ , డా.గడ్డం అర్వింద్, డా. చాగంటి లక్ష్మణ్, డా.వినయ్ కుమార్, రెనే హాస్పిటల్ సీపీఆర్ బృందం, డా. లతీష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, విద్య, ప్రశాంత్, సంపత్, సీఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆర్ఐ లు యాదగిరి, మధుకర్, రమేశ్, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ ఆది శంకర భగవత్పాద పరంపరాగత మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామి వారు బుధవారం వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. అయోధ్య రామ మందిరంలో అతి త్వరలోనే శాశ్వత ప్రతిష్ఠగావింపబడుతున్న స్వర్ణ తాపడం చేయబడిన 108 కిలోల శ్రీరామ మహా యంత్రం రథయాత్రగా బయల్దేరి వేములవాడ చేరుకున్న సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ లడ్డూ ప్రసాదం అందజేశారు. **- ప్రజానావ, వేములవాడ**

రాజన్న ఆలయంలో భక్తి భజన గానం

ప్రజానావ, వేములవాడ:

రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఆలయ కళా వేదిక ప్రాంగణంలో ఏఈఓ జయకుమారి జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించగా, శ్రీ వెంకటేశ్వర భజన మండలి కోరేం ఆధ్వర్యంలో భక్తి భజన గానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 2 నుంచే ప్రారంభం కాగా, డిసెంబర్ 1వరకు కొనసాగనున్నాయి. అంతకుముందు ఆలయంలోసామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని సుహాసినీలచే సాయంత్రం 6 గంటల నుంచి 8 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నమిలకొండ రాజు, భాస్కర్, తమ్మల వెంకన్నతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నేతలతో ఆర్డీఓ సమావేశం

ప్రజానావ, వేములవాడ:

వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం మధ్యాహ్నం వేములవాడ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో వేములవాడ ఆర్డీఓ ఎస్. రాజేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రులు, టీచర్స్ ఓటరు నమోదు గురించి చర్చించారు. ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదు చేసుకున్న ఓటర్ల వివరాలను బూత్ లెవల్ అధికారులు ఈ నెల 13వరకు వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 31 డిసెంబర్ వరకు కొనసాగనున్నారు. 31 డిసెంబర్ వరకు కొత్త ఓటర్ నమోదు, చనిపోయిన, డబుల్ ఓటర్ల తొలగింపు, ఓటరు పేర్లు తప్పు, ఒప్పుల సవరణ, ఓటర్ల స్థల మార్పిడి వంటి తదితర ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. జనవరి 6న తుది జాబితా వెలువడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు వీ. నిత్యానంద రావు (కాంగ్రెస్), పోలాస నరేందర్ (బీఆర్ఎస్), పీ.హన్మాండ్లు (బీజేపీ), సీహెచ్.రామస్వామి గౌడ్ (టీడీపీ) పార్టీల నేతలతో పాటు, వేములవాడ డిప్యూటీ తహసీల్దార్ జీ .రజిత, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

'చలో కామారెడ్డి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజానావ, వేములవాడ:

వేములవాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో ఎంఈఓ భూక్య బన్నాజీ చేతులమీదుగా విద్యా మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. డిసెంబర్ 1, 2వ తేదీల్లో కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల విద్యా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పిట్టల దేవరాజు, ప్రధాన కార్యదర్శి ఎంపీఆర్ అజయ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు మారంపల్లి రాజయ్య, కార్యదర్శి కట్కూరి ముఖేశ్, వంకాయల లక్ష్మీరాజం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పాఠశాల విద్యావలంటీర్‌ను కొనసాగించాలి

ప్రజానావ, శామీర్‌పేట: మూడుచింతలపల్లి మండలం జగన్‌గూడ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల మూడుచింతలపల్లి మండలం జగన్‌గూడ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యా వాలంటీర్‌ను కొనసాగించాలని బుధవారం మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తాకు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. దీనిపై అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారాని మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆర్గనైజేషన్ సుజాత, గ్రామస్తులు నాగరాజు, సురేష్, మహేష్. చంద్రశేఖర్, రమేష్, దామోదర్ లు పాల్గొన్నారు. రాధిక గుప్తాకు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. దీనిపై అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించాలని మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆర్గనైజేషన్ సుజాత, గ్రామస్తులు నాగరాజు, సురేష్, మహేష్, చంద్రశేఖర్, రమేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజానావ, తూప్రాన్:

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో బుధవారం ఉచిత మేఘ వైద్య శిబిరాన్ని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.పశువులకు గాలికుంటు,గర్భకోశ వ్యాధి చికిత్స లతో పాటు పలు వ్యాధులకు సంబంధించిన టీకాలను, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. చలికాలంలో పాడి పశువులు ఎదకు వచ్చే సమయమని ఈ సమయంలోనే రైతులు వాటి పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారి లక్ష్మి, గోపాలమిత్ర సూపర్వైజర్ సత్యనారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పశుగణాభివృద్ధికి ప్రత్యేక స్కీము ను గ్రామంలోని పాడి రైతులందరు సద్వినియోగం చేసుకోవాలనన్నారు.ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ,మండల పశువైద్యాధికారి లక్ష్మి, గోపాలమిత్ర సూపర్వైజర్ సత్యనారాయణ, అసిస్టెంట్ వెటర్నరీ అధికారి లింగమూర్తి, గోపాలమిత్ర అశోక్, పశు వైద్య సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

ప్రజానావ, వికారాబాద్:

జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 202425 సీజన్ కు సంబంధించిన వరి కొనుగోలుపై బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వరిని కొనుగోలు చేసేందుకు వీలుగా 126 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్ ఏ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు అదే విధంగా సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. 126 వరి కొనుగోలు కేంద్రాలకు గాను 34 ఐకెపి, 61 పీఏసీఎస్, 31 డీసీఎంఎస్ ఏజెన్సీల ద్వారా 108 కేంద్రాల్లో దొడ్డు రకం వరి ధాన్యం, 18 కేంద్రాల్లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు ఆరబెట్టిన, చెత్త, తేమ లేకుండా ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా రైతులకు సూచించాలని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు గోనె సంచులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో రైతులందరూ రైస్ మిల్లర్లతో అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో ఉంటూ వరి కొనుగోలును వేగవంతం చేస్తూ, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరే విధంగా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా పౌర

దేశానికే తెలంగాణ రోల్ మోడల్

కులగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్

ప్రజానావ, శామీర్‌పేట:

కులగణన ద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాల సామాజిక అసమానతలు లేకుండా చేసే అవకాశం ఉందని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు మూడుచింతలపల్లి మండలం కేశవరం, నాగిశెట్టిపల్లి గ్రామాలలో చేపట్టిన కుల గణన సర్వే ప్రారంభోత్సవంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ కుల గణన చేస్తామని గత ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చాము...ఇచ్చిన హామీని నేర వేరుస్తున్నాము నేడు కుల గణన ద్వారా దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. ప్రజలు కూడా కుల గణనకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శశిధర్ రెడ్డీ మామిండ్ల మల్లేష్ యాదవ్,

సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

ప్రజానావ, వికారాబాద్: జిల్లాలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కు ఇండ్లకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 26 ఇష్కాన్ బాద్ కాలనీలో , వికారాబాద్ మండలం గొట్టిముక్కుల గ్రామం లో సమగ్ర కుటుంబ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. , ఒక ఇంటిలో ఎంత మంది కుటుంబ సభ్యులు, ఎన్ని కుటుంబాలు ఉన్నాయని వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఇంటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని , బుధ వారం నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని అన్నారు సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని తెలిపారు. జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని ఆదేశాలిచ్చారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదనన్నారు. ఆకస్మిక తనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్

ప్రజానావ, వికారాబాద్:

తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ మున్సిపల్ ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. బుధ వారం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డితో కలిసి వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు ఎన్నెపల్లి, 4వ వార్డు శివారెడ్డి పెట్, 15వ వార్డులలోని హనుమాన్ టెంపుల్ దగ్గర అలాగే మారుతి నగర్ లో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న యుజిడి పైప్ లైన్ పనులకు చైర్ పర్సన్ మంజుల రమేష్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత పాటించి, వీలైనంత తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మంజుల ముత్యంరెడ్డి, అనంత్ రెడ్డి, డిఈ రాకేష్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, ముత్యం రెడ్డి, షరీఫ్, సర్పరాజ్,

ఇంటింటి సర్వేను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజానావ, శామీర్‌పేట:

తూంకుంట మున్సిపల్ పరిధిలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయా కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకట్ గోపాల్, మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులతో తుంకుంటలో గురువారం పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మురళి గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బాణాల జనార్ధన్ రెడ్డి, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, బాబు, మున్సిపల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మోత్కుల మల్లేష్ యాదవ్, మున్సిపల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బొల్లా బోయిన నాగమణి, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూంకుంట జగదీశ్, మున్సిపల్ కాంగ్రెస్ ఓబిసి సెల్ ఉపాధ్యక్షుడు టిఆర్ రవీందర్ గౌడ్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామిడి శశిధర్ రెడ్డి, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతల మనోహర్ రెడ్డి, వార్డుల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిసేని హరికృష్ణ, తలగామ జగన్, వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలకుర్తి భాను, నాయకులు నక్క మల్లేష్ గౌడ్,

కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

ఎమ్మెల్యే మల్లారెడ్డి

ప్రజానావ, కీసర:

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బుధవారం నాగారం మున్సిపల్ పరిధిలోని ఎస్వి నగర్ రోడ్ నెంబర్ 6 ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్ మెయిన్ గేట్ నందు నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రారంభించారు. ఈ సర్వేలో భాగంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మరియు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నాగారం మున్సిపాలిటీ ప్రజలు ఎన్యుమరేటర్లకు అడిగే ప్రశ్నలకు చెప్పగలరని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రకళ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, కౌన్సిలర్లు,



హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

బీజేపీ మండల అధ్యక్షుడు రాజా గౌడ్

ప్రజానావ, దౌల్తాబాద్:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఎన్నో అమలుగాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఇప్పుడు హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని రాయపోల్ బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజులలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అలవిగాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మూసీ ప్రక్షాళన, హైడ్రా కూల్చివేతలు అంటూ కాలయాపనం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలను నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకుని రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 4 వేల పెన్షన్ ఇస్తామని, 2వేల పెన్షన్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. రైతు భరోసా 15 వేలు ఇస్తామని రెండు పర్యాయాలు ఇవ్వకుండా ఎగొట్టారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పటివరకు పూర్తి చేయలేదన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి బంగపాటు తప్పదనే ఉద్దేశంతో సంవత్సరం గడిచిన ఎన్నికల నిర్వహించడం లేదన్నారు. కులగణన, సమగ్ర కుటుంబ సర్వే అంటూ మరింత ఆలస్యం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులులేక గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, కనీసం చెత్త సేకరణ కూడా క్రమంగా జరగడం లేదన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మధ్యాహ్నం పూట నిర్వహించడం వలన గ్రామాలలో ప్రజలు ఇండ్లలో ఎవరు ఉండరని ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ప్రజలందరూ వ్యవసాయ పనులకు వెళ్లిపోతారు. అలాంటప్పుడు ప్రభుత్వం చేపట్టే సర్వే విజయవంతం కాదన్నారు. ఉదయం పూటనే సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, ఓబిసి మండల అధ్యక్షులు స్వామి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షాదుల్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన యువకుడు శవమై కనిపించాడు

ప్రజానావ, చిన్న శంకరంపేట: చిన్న శంకరంపేట మండలం కొరివిపల్లి గ్రామానికి చెందిన ముత్తి గళ్ళ లాలు ఈనెల 4వ తేదీన ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటిని వెళ్లిపోయాడు బయటకు వెళ్లిపోయిన లాలు తన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు, ఈనెల 4వ తేదీన ఇంట్లోనుండి వెళ్లిపోయిన లాలు పై చిన్న శంకరంపేట పోలీస్ లు మిస్సింగ్ కేసు నమోదు చేశారు, తప్పిపోయిన లాలు (25) అనారోగ్య సమస్యలతో తనంతట తానే ఆత్మహత్య చేసుకున్నాడని కేసు నమోదు చేసి శవ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై నారాయణగౌడ్ తెలిపారు

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజానావ, తూప్రాన్: ఉదయం వాకింగ్ చేస్తుండగా ఓ లారీ వెనకాల నుండి ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తూప్రాన్ మండలం నాగులపల్లి చౌరస్తా వద్ద బుధవారం చోటు చేసుకుంది. తూప్రాన్ ఎస్సై శివానందం తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ కు చెందిన బంగారిగల్ల దేవయ్య (62) ప్రతిరోజు ఉదయం సమయంలో వాకింగ్ చేయడానికి బయటికి వెళ్తాడు. అదే క్రమంలో బుధవారం ఉదయం అందాజ 5 గంటల సమయంలో వాకింగ్ చేసేందుకని ఇంటి నుండి బయలుదేరాడు. రోడ్డుపై నడుచుకుంటూ నాగులపల్లి చౌరస్తా వరకు వెళ్లారు వెనుకనుండి అతివేగంగా వచ్చిన లారీ దేవయ్యను బలంగా ఢీకొట్టడం తో తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు అతడిని అంబులెన్స్ లో తూప్రాన్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.



సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి

తూప్రాన్ డీఎస్పీ సామ వెంకట్ రెడ్డి

ప్రజానావ, తూప్రాన్:
సైబర్ నేరాలపై ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని తూప్రాన్ డిఎస్పీ సామ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, ఎస్సై శివానందంతో కలిసి తూప్రాన్ లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో విశ్రాంత ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. డిఎస్పి మాట్లాడుతూ...ప్రతి రోజు జరుగుతున్న సైబర్ నేరాల ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలడిగిన, బ్యాంకు వివరాలు అడిగిన ఎటువంటి సమాచారం ఇవ్వకూడదన్నారు. బ్యాంకులకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా బ్యాంకులోకి వివరాలు తెలుసుకోవాలని తెలియజేశారు. ఈసమావేశంలో సిఐ రంగ కృష్ణ, ఎస్సై శివానందం పదవి విరమణ పొందిన ఉద్యోగులు మల్లారెడ్డి, విద్యాసాగర్, నాగభూషణం, రఘుపతి రెడ్డి, రాములు గౌడ్, భిక్షపతి గౌడ్, రాజయ్య, నర్సింలు తదితరులు ఉన్నారు.

దళారులకు నమ్మి మోసపోవద్దు

ధాన్యం కొనుగోలు ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

ప్రజానావ, మెదక్:
వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా నిర్వహించేందుకు పూర్తి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని సాధించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటనలు భాగంగా టేక్మాల్ మండలం ఎల్లుపేట్ లోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ తో కలిసి సందర్శించిన కొనుగోలు సమర్థవంతంగా నిర్వహణకు పలు సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజుల్లోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓపిడి శ్రీనివాసరావు, టేక్మాల్ తహశీల్దార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజానావ, నార్సింగి:
మండల పరిధిలోని జప్తి శివనూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని జాప్తి శివునూర్, కాసులాపూర్, శంఖాపూర్ గ్రామాలలో గురువారం విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ సీ.హెచ్ స్వామి తెలిపారు. గురువారం ఉదయం 9 గం నుండి మధ్యాహ్నం 12 గం వరకు 33/11కేవీ జప్తి శివనూర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేయనున్నామని, అందువల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు

గజ్వేల్ సీఐ బి. సైదా

ప్రజానావ, గజ్వేల్ :
గజ్వేల్ సిఐ బి సైదా మీడియా సమావేశం బుధవారం నిర్వహించారు. అనంతరం సిఐ బి సైదా మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకుంటామన్నారు.

ధాన్యాన్ని దళారులకు అమ్మొద్దు

ప్రజానావ, తూప్రాన్:
రైతులు పండించిన ధాన్యాన్ని తొందరపడి దళారులకు అమ్మవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్మాలనీ తూప్రాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన తూప్రాన్ మండలం యావపూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధరను ఇస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు . అధికారులు సైతం ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంజాల స్వామి, యంజల కుమార్, భిక్షపతి,శ్రీనివాస్, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి రంగవ్వ, సి.ఏ రేణుక తదితరులున్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి
ఎమ్మెల్సీ యాదవరెడ్డి

ప్రజానావ, గజ్వేల్: విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు .బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో చెస్ క్రీడాకారుల సెలక్షన్స్ నిర్వహించారు. ఇందులో దాదాపు 200 మంది క్రీడాకారులు వివిధ ప్రాంతాల నుండి పాల్గొనగా వారికి చెస్ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొంతమంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేశారు. వారిని తూముకుంటలో శుక్రవారం జరిగే రాష్ట్రస్థాయిలో చెస్ పోటీలకు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, చదరంగం పోటీల్లో పాల్గొని గజ్వేల్ సత్తా చాటాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ ఎలియాస్ రావు మాట్లాడుతూ, చదరంగం క్రీడ విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్రస్థాయిలో నిర్వహించే చెస్ పోటీలకు గజ్వేల్ ప్రాంతం నుండి సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియుద్దిన్, కౌన్సిలర్లు దుంబాల లక్ష్మి కిషన్ రెడ్డి, బొగ్గుల చందు, పీఈటీలు, విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ధాన్యం కొనుగోలు ప్రారంభం

ప్రజానావ, నార్సింగి:
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కోతలు కోసి ఇరవై రోజులు కావస్తున్నా, అకాల వర్షాలకు తడిసి ముద్దవుతున్నా, కొనుగోలు కేంద్రాలు లాంఛనంగా ప్రారంభించి పక్షం రోజులు గడుస్తున్నా కొనుగోలు జరగడం లేదని, తమ గతి ఎలా అని అటు రైతులు ఆవేదన చెందుతున్న తరుణంలో ఇటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళనలు చేయడానికి సన్నద్ధం అవుతున్న తరుణంలో ఎట్టకేలకు మండల వ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఏం అశోక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు ఐకేపీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని కొనుగోలు సెంటర్ లలో వరి కొనుగోలు ప్రారంభించామని తెలిపారు. ఐకేపీ సెంటర్ లలో రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, రైతులు తమ వడ్లను ప్రభుత్వ సూచనల మేరకు ఆరబోసి త్వరగా తూకం అవడానికి సహకరించాలని కోరారు. రైస్ మిల్లుల అలట్ మెంట్ లిస్ట్ కలెక్టర్ కార్యాలయం నుంచి బుధవారం తమకు అందనున్నట్లు అశోక్ తెలిపారు. వరి కొనుగోలు ప్రక్రియను పలు కొనుగోలు సెంటర్లలో స్థానిక తహశీల్దార్ షేక్ కరీం, ఎంపిడిఓ ఆనంద్సిసి సుల్తానా, విఓఎ రామ

రైతులకు అందుబాటులో ఎరువులు

ప్రజానావ, శామీర్ పేట:
ఆలియబాద్ గ్రామంలో శామీర్ పేట్ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా అలియబాద్ గ్రామంలో సోసైటీ ఫర్టిలేజర్ షాప్ ను ప్రారంభించారు. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదిర్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్, డిసిఎంసి వైస్ ఛైర్మన్ రామిడి మాదుకర్ రెడ్డి, తుంకుట మున్సిపల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఆలియబాద్ గ్రామ మాజీ సర్పంచులు కంఠం కృష్ణారెడ్డి, ఎల్లయ్య యాదవ్, గౌరికుమారివెంకటెష్, నాయకులు ముద్దం సుదకర్ రెడ్డి, ముద్దం సంజీవ రెడ్డి, సోసైటీ డైరెక్టర్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

వరి కోతల సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజానావ, జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్ మండలంలో కొన్ని గ్రామాలలో రైతులు వరి కోతలు చేపడుతున్నారు. ఈ తరుణంలో వరి కోతల సమయంలో రైతుల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు, అనంతసాగర్ లో వరి పంటను పరిశీలించి తెలియజేశారు. వరి పంట కోతకి వారం లేదా 10 రోజుల ముందు నుంచే నీటి తడిని ఆపివేయాలి. కంకి లో 90 శాతం గింజలు పక్వానికి వచ్చాకే వరి కోతకు వచ్చినట్లు నిర్ధారించుకొని పంట కోత చేపట్టాలి. గడ్డి పొడి పొడిగా, గింజలు బంగారు రంగులోకి, ఎర్ర గొలుసుగా మారి కంకులు కిందికి వంగినప్పుడు కోతలు చేపట్టాలి. పంట పక్వానికి రాకముందే కోస్తే, కంకిలోని అన్ని గింజలు పూర్తిగా నిండక తాలు ఎక్కువ వచ్చి దిగుబడి తగ్గే అవకాశం ఉంది. అలాగే మరీ ఆలస్యంగా పంట కోస్తే చేను పడిపోయి గింజ ఎక్కువగా రాలి దిగుబడి తగ్గే అవకాశం ఉంది. పంట కోత సమయంలో గింజలో 22 27 శాతం తేమ ఉంటుంది. నూర్పిడి చేశాక తేమశాతం తగ్గించేందుకు 3 నుంచి 4 రోజుల వరకు ఎండలో ఆరబెట్టాలి. నూర్పిడి చేసిన తర్వాత ఒక్కసారైనా తూర్పారు పట్టుకోవాలి. దీనివల్ల ఏవైనా పంట అవశేషాలు, తాలు గింజలు కలుపు గింజలు, కీటకాలు వ్యర్థాలు ఉంటే తొలగి స్వచ్ఛమైన విత్తనం వస్తుంది. నూర్పిడి చేసే సమయంలో ధాన్యపు పంటలలో గడ్డి జాతి గింజలు లేకుండా చూసుకోవాలి. కోత, నూర్పిడి సమయంలో ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి నూర్పిడి అయిన వెంటనే ధాన్యాన్ని టార్పాలిన్ లేదా ప్లాస్టిక్ పట్టల పై పల్చగా ఆరబెడితే గింజ రంగు మారకుండా నల్లగా కాకుండా మంచి నాణ్యత కలిగి ఉంటుందని తెలిపారు. మార్కెట్లో కనీస మద్దతు ధర రావాలంటే కొన్ని జాగ్రత్తలు అధికారులు సూచించిన ప్రమాణాలు పాటించాలని దీనిలో భాగంగా దెబ్బతిన్న, మొలకెత్తిన, పుచ్చు పట్టిన గింజలు 4 శాతం మించకుండా చూసుకోవాలని తెలిపారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి: ఆర్డీవో

ప్రజానావ, చిన్న శంకరంపేట:
ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా నేడు హౌస్ లిస్టింగ్ కార్యక్రమం చెప్పట్టడం జరుగుతుందని మూడు రోజులలో హౌస్ లిస్టింగ్ పూర్తి చేయడం జరుగుతుందని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి తెలిపారు ఇంటింటి సర్వే లో భాగంగా చిన్న శంకరంపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను మెదక్ ఆర్డిఓ రమాదేవి పరిశీలించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా మూడు రోజులపాటు హౌసు లిస్టింగ్ చేయడం జరుగుతుందని అనంతరం నిర్వహించే ఇంటింటి సర్వేలో ప్రజలు సహకరించాలని సర్వే నిర్వహించిన సిబ్బందికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, జిరాక్స్ పత్రాలు ఇవ్వాలని ప్రతి ఒక్కరు సహకరించి సర్వే పూర్తయ్యే విధంగా చూడాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మన్నన్, ఎంపీడీవో దామోదర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ప్రజానావ, దౌల్తాబాద్ :
ఇటీవల విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు పెంకుటిల్లు దగ్ధమైన కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు గాజులపల్లి తాజా మాజీ సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్. బుధవారం దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధమైన మారుపాక అర్జున్ కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ ప్రమాదం వల్ల మారుపాక అర్జున్ ఇల్లు పూర్తిగా దగ్ధమవడం చాలా బాధాకరమని, కనీసం ఉండడానికి గూడు లేకుండా ఈ ప్రమాదంలో సర్వస్వం కోల్పోయారు. ఈ ప్రమాదంలో అర్జున్ ఇంట్లో ఉన్న బియ్యం, సరుకులు, బట్టలు, డబ్బులు, నగలు పూర్తిగా ఖాళీ బూడిదైయిపోయాయి. వారి కుటుంబానికి తమ వంతు సహకారంగా 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వం అర్జున్ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బాసంగారి నర్సవ్వ నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు మారుపాక కనకయ్య,పంజ మల్లేశం,కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఆర్డీవో

ప్రజానావ, నార్సింగి:
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా నేడు హౌస్ లిస్టింగ్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మూడు రోజులలో హౌస్ లిస్టింగ్ పూర్తి చేయడం జరుగుతుందని స్థానిక ఎంపీడిఓ ఆనంద్ తెలిపారు. ఇంటింటి సర్వే లో భాగంగా మండల కేంద్రంలో నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ ను తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా మూడు రోజుల పాటు హౌస్ లిస్టింగ్ చేయడం జరుగుతుందని, అనంతరం నిర్వహించే ఇంటింటి సర్వేలో ప్రజలు సహకరించాలని సర్వే నిర్వహించనున్న సిబ్బందికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, జిరాక్స్ పత్రాలు ఇవ్వాలని ప్రతి ఒక్కరు సహకరించి సర్వే పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసిల్దార్ షేక్ కరీం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, నార్సింగి గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగభూషణం, బొట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

గురకకు గుడ్ బై చెప్పేద్దాం!

గురక.... ఈ రోజుల్లో ఎంతో మందిని వేధిస్తున్న సమస్య. గురక సమస్య ఎదుర్కొనే వాళ్లలో మగ వాళ్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నా.. ఇంట్లో ఆడవాళ్లకు తిప్పలు తప్పవు. గురక వల్ల సరిగా నిద్ర పోలేరు. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. పక్కవారికి కూడా ఇబ్బందిగానే ఉంటుంది. అయితే గురకను తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలు ఉన్నాయి.

ప్రధాన కారణం అదే...

గురక ఆరోగ్యకరమైన సంకేతం కాదు. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. గురకపెట్టే వారికే కాదు పక్కన పడుకున్న వారికి కూడా ఇది ఎంతో ఇబ్బంది కలిగించే సమస్య. ప్రధానంగా నోరు లేదా ముక్కు ద్వారా గాలి ప్రవహించడానికి అడ్డంకి ఏర్పడినప్పుడు ఇలా గురక శబ్దం వస్తుంది. గురక ఒక్కోసారి ప్రమాదకరంగా కూడా మారుతుంది. అసలు గురక ఎందుకు వస్తుందో? దాన్ని తగ్గించుకోవడానికి ఉన్న చిట్కాలు ఏంటో తెలుసుకుందాం.

మరికొన్ని కారణాలు..

గురక వయసు పెరిగే కొద్దీ వచ్చే అవకాశం ఎక్కువ. ఎందుకంటే మన శరీర వయసుతో పాటు గొంతులోని కండరాల వయసు కూడా పెరుగుతుంది. అవి ఎక్కువగా పని చేయకుండా రిలాక్స్ అవ్వడానికి ఇష్టపడతాయి. ఆ సమయంలో గురక వచ్చే అవకాశం ఉంది. ఊబకాయం వల్ల కూడా గురక అధికంగా వస్తుంది. మెడ, గొంతు చుట్టూ కొవ్వు అధికంగా పేరుకుపోవడం వల్ల అక్కడ ఉన్న శ్వాసనాళాలు కుచించుకుపోతాయి. దీని వల్ల గురక శబ్దం వస్తుంది.

అలర్జీలు, జలుబు, సైనస్ ఇన్ఫెక్షన్లు వచ్చినా కూడా నాసిక మార్గాలు గాలి సులువుగా ప్రవహించలేదు. అప్పుడు గురక వంటి శబ్దాలు వస్తాయి. మీ స్లీపింగ్ పొజిషన్ కూడా గురక రావడానికి కారణం అవుతుంది. ఆల్కహాల్ అధికంగా తాగే వారిలో కూడా గురక వస్తుంది. మరొక తీవ్రమైన సమస్య స్లీప్ డిజార్డర్ అని పిలిచే రోగం ఉన్నవారిలో కూడా గురక వచ్చే అవకాశం చాలా ఎక్కువ. ఇలాంటివారికి గురక శబ్దం అధికంగా వస్తుంది.

పొచి ఉన్న ప్రమాదం...

గురకను పెద్దగా ఎవరూ పట్టించుకోరు. అది హానికరం కాదని అనుకుంటారు. కొంతమేరకు అది నిజమే, కానీ కొన్నిసార్లు గురక కొన్ని ఆరోగ్య ప్రమాదాలతో ముడిపడి ఉంటుంది. అందులో ముఖ్యమైనది స్లీప్ ఆప్నియా నిద్రలో ఉండగానే శ్వాస ఆగిపోతుంది. ఆక్సిజన్ స్థాయిలో తగ్గిపోతాయి. దీని వల్ల ఒక్కొక్కసారి మరణం కూడా సంభవించవచ్చు. స్లీప్ ఆప్నియా వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటివి వచ్చే అవకాశం పెరుగుతూ ఉంటుంది. గురక వల్ల సరిగా నిద్ర పట్టక పగటి పూట అలసటగా ఉంటుంది. ఏకాగ్రత దెబ్బతింటుంది.

గురకను ఆపడం ఎలా?

- మీరు అధిక బరువుతో బాధపడుతుంటే వెంటనే ఆ బరువును తగ్గించుకోండి. ఎప్పుడైతే బరువు తగ్గుతుందో మెడ చుట్టూ ఉన్న కొవ్వు కూడా కరిగిపోతుంది. దీనివల్ల అక్కడున్న వాయు మార్గాలలో గాలి ప్రవాహం సులువుగా జరుగుతుంది. అప్పుడు గురకరావడం తగ్గుతుంది.
- పడుకునే పొజిషన్ బట్టి గురక వచ్చే అవకాశం ఉంది. కాబట్టి సైడ్ స్లీపింగ్ పొజిషన్‌కు మారడం మంచిది, అంటే ఎడమవైపు లేదా కుడివైపు తిరిగి పడుకోవడం వల్ల వాయు మార్గాలు తెరిచి ఉంటాయి. కొంతమేరకు గాలి ప్రవాహం సులువుగా జరుగుతుంది.
- నిద్రపోయేటప్పుడు మీ తలను పైకి ఎత్తుగా ఉండేలా చూసుకోవాలి. అంటే తల కింద అదనపు దిండ్లు పెట్టి తల ఎత్తుగా పెట్టుకుంటే వాయు మార్గం తెచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. దీని వల్ల కూడా గురక ఆగుతుంది.
- శరీరంలో డిహైడ్రేషన్ సమస్య ఉన్నా కూడా గురక వచ్చే అవకాశం ఉంది. గొంతు, ముక్కు భాగాలలో శ్లేష్మం అధికంగా చేరిపోతుంది. దీని వల్ల గురక ఎక్కువవుతుంది. కాబట్టి రోజంతా మూడు లీటర్లకు తగ్గకుండా నీళ్లు తాగేందుకు ప్రయత్నించండి.
- రాత్రిపూట మద్యపానం చేసే వారి సంఖ్య ఎక్కువ. ఈ ఆల్కహాల్ గొంతులోని కండరాలను సంకోచించేలా చేస్తుంది. దీని వల్ల గాలి సరిగా ఆడదు. కాబట్టి నిద్ర వేళకు ముందు మద్యం సేవించడం పూర్తిగా మానేయడమే ఉత్తమం.
- జలుబు, ఫ్లూ వంటి వాటితో బాధపడుతుంటే తగిన మందులు వేసుకోండి. శ్లేష్మం వాయు మార్గాల్లో అడ్డుపడకుండా జాగ్రత్త పడండి. గురక దానికదే పోతుంది.

షుగర్ ఉన్నా ఈ పండ్లు తినొచ్చు

సాధారణంగా ఎవరికైనా షుగర్ వ్యాధి రాగానే ఏదైనా తినాలంటే చాలా అనుమానాలుంటాయి. పండ్లు తిందామంటే ఏవి తినాలో, ఏవి తినకూడదోనన్న సందేహాలు వస్తుంటాయి. అలాంటి వారు ఈ పండ్లను ఏమాత్రం భయంలేకుండా తీసుకోవచ్చు. అవేంటంటే..

ఆపిల్స్:

ఆపిల్స్ ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇన్‌ఫెక్షన్లకు దూరంగా ఉండొచ్చు. సాధారణంగా ఆపిల్ రోజు తినే పండు. చాలా మంది వైద్యులు మరియు నిపుణులు రోజుకు ఒక ఆపిల్ అయిన తినమని సలహా ఇస్తుంటారు. కారణం, ఆపిల్లో మన శరీరానికి కావలసిన అన్ని పోషకాలు అందించబడతాయి.

పుచ్చకాయలు:

దీంట్లో గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ఇందులోని పొటాషియం కిడ్నీల పనితీరుని మెరుగ్గా చేస్తుంది కాబట్టి షుగర్ వ్యాధిగ్రస్తులు ఈ పండుని తీసుకోవచ్చు. విటమిన్ సి కలిగిన పండ్లు డయాబెటిస్ పేషెంట్లకి ఎంతో మంచిది.



ద్రాక్ష :

ద్రాక్షపండ్లు రక్తప్రసరణను మెరుగుపరచడంలో ముందుంటాయి. వీటిని తినడం వల్ల శరీరంలోని కొవ్వుశాతం కూడా తగ్గుతుంది. వేసవిలో చల్లదనాన్ని, శీతాకాలంలో వెచ్చదనాన్ని, వర్షా కాలంలో సమతుల్యత గల పండ్లను తినడం వల్ల మనిషి శరీరంలోని అవయవాలు సక్రమంగా పని చేసి జీర్ణక్రియ సాఫీగా జరిగి ఆరోగ్యంగా జీవిస్తున్నాడు. అవన్నీ ద్రాక్షలో మీకు లభిస్తాయి.

దానిమ్మపండు:

ఈ పండ్లలో చక్కెర నిల్వలు స్వల్పంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షణ కల్పిస్తాయి. కాబట్టి షుగర్ పేషెంట్లు ఏమాత్రం భయపడకుండా ఈ పండ్లను తినొచ్చు.

కమలా పండ్లు:



కమలా పండ్లు తినడం వల్ల అందులోని క్యాల్షియం ఎముకలకు దృఢత్వాన్నిస్తుంది. ఈ పండులో అధిక మోతాదులో లభించే విటమిన్ 'ఎ' వల్ల దృష్టి లోపాలను నివారిస్తుంది. ఇందులో క్యాల్షియం, ఫాస్పరస్, ఇనుము, సోడియం, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి. ఇందులోని ఏ, సీ విటమిన్లతో పాటు థయామిన్, నియాసిన్, రైబోఫ్లేవిన్ తదితరాలు మెండుగా ఉంటాయి.

అంజీర్:

ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉన్న అంజీరా పండ్లు ఇన్సులిన్ ఫంక్షన్‌ని కంట్రోల్ చేస్తుంది. కొంచెం వగరు, కొంచెం తీపి, కాస్త పులుపు ఉండే అంజీర్ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అంజీర్‌తో విటమిన్ఎ, బి1, బి2, కాల్షియం, ఐరన్, పాస్పరస్, మెగ్నీషియం, సోడియం, పొటాషియంతోపాటు క్లోరిన్ లభిస్తాయి. కాబట్టి షుగర్ వ్యాధిగ్రస్తులు ఈ పండ్లని తీసుకోవచ్చు.

జామపండ్లు:

జామపండులో ఎన్నో పోషకాలున్నాయి. విటమిన్ ఎ, సి, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఈ పండ్లు మధుమేహులకు చాలా మంచివి. ఆరెంజ్‌లోని విటమిన్ సి జామపండులో నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుంది. జామకాయను తినడం ద్వారా దంతాలు, చిగుళ్లకు బలం చేకూరుతుంది. జామపండును రోజుకు రెండేసి తీసుకోవడం ద్వారా షుగర్ ను కంట్రోల్ లో పెట్టవచ్చు.

సోయా చంక్స్.. లాభాలతో పాటు నష్టాలూ ఉన్నాయ్!

సోయా చంక్స్ ప్రయోజనాలు..

ప్రోటీన్లు పుష్కలంగా ఉండే సోయా చంక్స్ తింటే చురుకుగా, ఫిట్‌గా ఉంటారు. బరువు తగ్గడం, క్యాన్సర్, శారీరక అభివృద్ధి, మధుమేహం, అధిక రక్తపోటు, బోలు ఎముకల వ్యాధి వంటి వ్యాధులు రాకుండా ప్రభావవంతంగా ఉంటుంది. అయితే సోయా చంక్స్‌ను మితంగా తీసుకుంటేనే శరీరానికి మంచిది. మరీ ఎక్కువగా తింటే శరీరానికి కలిగే మంచి కంటే చెడే ఎక్కువ ఉంటుందని పౌష్టికాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మీ రొటీన్ డైట్‌లో సోయా చంక్స్ ని చేర్చుకోవడం ద్వారా మీ శరీర అవసరాలను కొంత మేరకు తీర్చుకోవచ్చు. ఇందులో చాలా ప్రొటీన్లు లభిస్తాయి. హెల్త్‌లైన్‌లో ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, సోయా చంక్స్ ప్రోటీన్ నిధి మాత్రమే కాదు.. ఫైబర్, ఖనిజాలు, విటమిన్లు కూడా ఇందులో పుష్కలంగా లభిస్తాయి. మీరు దీన్ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చవచ్చు, కానీ ఏదైనా అధికంగా ఉంటే హానికరం అని గుర్తుంచుకోండి. సోయా చంక్స్ ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, దాని అధిక వినియోగం వల్ల శరీరంలో ఈస్ట్రోజెన్ పరిమాణం పెరుగుతుంది, దీని కారణంగా స్త్రీలు పీరియడ్స్‌లో అధిక రక్తస్రావం, రుతుచక్రంలో భంగం, ఆకలి లేకపోవడం, నిద్రలేమి, ఒత్తిడి, ఆకస్మిక బరువు పెరుగటం వంటి సమస్యలు ఏర్పడే అవకాశముంది. అందుకే మహిళలు తమ ఆహారంలో ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవడం మంచిది.

సోయా చంక్స్ తీసుకోవడం వల్ల నష్టాలు ఇవే..

- **మహిళలు, షుగర్ వ్యాధిగ్రస్తులు సోయా చంక్స్ తినకూడదు**
- **పీరియడ్స్ టైంలో అధిక రక్తస్రావం లేదా నొప్పి ఉన్నవారు సోయా చంక్స్ తినొద్దు**
- **సోయా చంక్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కుటుంబ నియంత్రణలో సమస్యలు, పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావం జరుగుతాయి**
- **ఈస్ట్రోజెన్ హార్మోన్ పెరగడం వల్ల నిద్రలేమి, ఒత్తిడి, రుతుక్రమంలో ఆటంకాలు ఎదురవుతాయి**
- **సోయా చంక్స్ తో వల్ల మహిళల్లో చాలా హార్మోన్ల సమస్యలు వస్తాయి**
- **పురుషులు ఎక్కువగా తినడం మంచిది కాదు**
- **పురుషుల్లో లైంగిక శక్తి తగ్గుతుంది**
- **అబ్బాయిల్లో హార్మోన్స్ సమతుల్యత దెబ్బ తింటుంది**
- **లిబిడో పవర్, స్పెర్మ్ కౌంట్ సంతానోత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది**



గంభీర్.. కింకర్తవ్యం?



న్యూఢిల్లీ: గౌతమ్ గంభీర్ కోచ్ అయ్యాక టీమ్ఇండియా.. శ్రీలంక పర్యటనకు వెళ్లి టీ20, వన్డే సిరీస్‌లు ఆడింది. ఆపై సొంతగడ్డలో బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో టెస్టు సిరీస్‌ల్లో తలపడింది. కొన్నేళ్లుగా భారత జట్టు ప్రదర్శన, ప్రత్యర్థి జట్ల ఆటతీరును బట్టి చూస్తే ఈ సిరీస్‌లు అన్నింటినీ సునాయాసంగా గెలిచేసి ఉండాలి. కోచ్‌గా గంభీర్‌కు మంచి ఆరంభం దక్కి ఉండాలి. బోర్డర్‌గావస్కర్ ట్రోఫీకి జట్టు ఉత్సాహంగా సిద్ధమవుతుండాలి. కానీ ఈ మూడు నెలల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. శ్రీలంకపై 27 ఏళ్ల తర్వాత భారత జట్టు వన్డే సిరీస్ ఓడిపోయింది. ఈ ఓటమే షాక్ అనుకుంటే.. ఇప్పుడు న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాభవం ఏమాత్రం జీర్ణించుకోలేనిది. లంకలో వైట్‌వాష్‌కు గురైన కివీస్.. భారత్‌ను సొంతగడ్డపై ఇలా చిత్తు చేస్తుందని ఎవ్వరూ ఊహించి ఉండరు. ఈ పరాభవాలతో కెప్టెన్ రోహిత్ శర్మ, సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లి మాత్రమే కాక కోచ్ గౌతమ్ గంభీర్ కూడా తీవ్ర ఒత్తిడినే ఎదుర్కొంటున్నాడు. బంగ్లాదేశ్‌తో సిరీస్‌లో పేస్ పిచ్‌లతో ప్రయోగాలు చేయడం, తుది జట్టు ఎంపికలో చూపిన ప్రత్యేకత, టీమ్ఇండియా ఆటతీరులో దూకుడు పెరగడం చూసి గంభీర్ కోచ్‌గా బలమైన ముద్రే వేయబోతున్నట్లు కనిపించింది. కానీ న్యూజిలాండ్ సిరీస్ తర్వాత కథ మొత్తం మారిపోయింది. జట్టు ఎంపిక దగ్గర్నుంచి పిచ్‌ల వరకు ప్రతి విషయంలోనూ గంభీర్ విమర్శలు ఎదుర్కొంటున్నాడు. గంభీర్ కోచ్ కావడానికి ముందు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో భారత్ తిరుగులేని స్థితిలో ఉంది. అగ్రస్థానంతో అలవోకగా ఫైనల్‌కు అర్హత సాధించేలా కనిపించింది. గత రెండు పర్యాయాలు చేజారిన టైటిల్‌ను ఈసారి సాధిస్తుందనే ఆశతో అభిమానులు ఉన్నారు. కానీ ఇప్పుడు టైటిల్ సంగతి పక్కన పెడితే భారత్ ఫైనల్ చేరడమే కష్టంగా మారిపోయింది. కివీస్‌తో సిరీస్‌లో ఆటతీరు చూశాక ఆస్ట్రేలియాలో రోహిత్‌సేన అద్భుతాలు చేస్తుందనే ఆశలు పెద్దగా లేవు. వరుసగా రెండుసార్లు అక్కడ సిరీస్‌లు సాధించి చరిత్ర సృష్టించిన టీమ్ఇండియాకు ఈసారి పరాభవం తప్పదనే అభిప్రాయాలు కలుగుతున్నాయి. ఈ స్థితిలో గంభీర్ కోచ్‌గా జట్టును ఎలా నడిపిస్తాడన్నది ఆసక్తికరం. ఈ సిరీస్‌లో ఓటమి ఎదురైతే మాత్రం అతడికి తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఎదురవుతుంది. ఓటములకు బాధ్యత వహించి ఆరంభ దశలోనే కోచ్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చినా ఆశ్చర్యం లేదు.

పిచ్‌ల మార్పుపై బీసీసీఐ గుర్రు!

టీమ్ఇండియా 03తో వైట్‌వాష్‌కు గురైన న్యూజిలాండ్‌తో సిరీస్‌లో పిచ్‌లు స్పందించిన తీరుపై బీసీసీఐ ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. చివరి రెండు టెస్టులకు ఆతిథ్యమిచ్చిన పుణె, ముంబయి పిచ్‌లపై బంతి బాగా తిరిగింది. దీన్ని ప్రత్యర్థి జట్ల స్పిన్నర్లు బాగా ఉపయోగించుకున్నారు. కానీ అనుభవజ్ఞులైన భారత స్పిన్నర్లు అనుకున్నంతగా ప్రభావం చూపలేకపోయారు. రాహుల్ ద్రవిడ్ కోచ్‌గా ఉండగా.. పిచ్‌లను స్పిన్ స్వర్గధామాలుగా మార్చే ధోరణి తగ్గింది. వికెట్లు సమతూకంతో ఉండేవి. గంభీర్ కోచ్ అయ్యాక బంగ్లాదేశ్‌తో సిరీస్‌లో స్పిన్ ప్రభావం మరింత తగ్గింది. పిచ్‌లు పేస్‌కు అనుకూలించాయి. కానీ కివీస్‌తో తొలి టెస్టు (బెంగళూరు) లో కివీస్ పేసర్లు విజృంభించడంతో తర్వాతి రెండు మ్యాచ్‌లకు పిచ్‌లు మారిపోయాయి. స్పిన్‌కు అవి బాగా అనుకూలించాయి. బంతి మరీ ఎక్కువ తిరగడంతో శాంట్నర్, అజాజ్ పటేల్, గ్లెన్ ఫిలిప్స్ లాంటి సాధారణ స్పిన్నర్లు కూడా ప్రమాదకరంగా మారారు. మొత్తంగా ప్రత్యర్థిని స్పిన్ పిచ్‌తో చుట్టేయాలన్న వ్యూహం బెడిసికొట్టింది. గౌతమ్ గంభీర్, సహాయ కోచ్‌ల సూచన మేరకే పిచ్‌లను ఇలా తీర్చిదిద్దారనే సమాచారంతో దీనిపై తన బృందాన్ని బీసీసీఐ వివరణ కోరుతున్నట్లు సమాచారం.

భారత్ ముందున్న సవాల్ అదే

మెల్‌బోర్న్: కివీస్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ అవమానకర రీతిలో 03తో కోల్పోయింది. న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం చవిచూసిన టీమ్ఇండియా ఇప్పుడు కీలక సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానుంది. త్వరలోనే భారత జట్టు ఆస్ట్రేలియాకు బయలుదేరనుంది. ఈ సిరీస్‌కు సీనియర్ పేసర్ మహ్మద్ షమి అందుబాటులో లేడు. అతడు ఇంకా గాయం నుంచి పూర్తిస్థాయిలో కోలుకోకపోవడంతో ఎంపిక చేయలేదు. పేస్ బౌలింగ్‌కు అనుకూలించే ఆస్ట్రేలియా పిచ్‌లపై షమి ఇంతకు ముందు సిరీస్‌ల్లో మంచి ప్రభావం చూపించాడు. ఇప్పుడతను లేకపోవడం టీమ్ఇండియాకు గట్టిదెబ్బే. ఈ నేపథ్యంలోనే ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ గురించి మాట్లాడాడు. సిరీస్‌ను ఆసీస్ 31తో కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశాడు. షమి ఆడకపోవడం ఆస్ట్రేలియాకు కలిసొస్తుందని పేర్కొన్నాడు. ''ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఒక మ్యాచ్ గెలుస్తుందని భావిస్తున్నాను. ఆస్ట్రేలియా కాస్త బలంగా కనిపిస్తోంది. ఆస్ట్రేలియా సిరీస్‌ను 31తో గెలుస్తుందని అంచనా వేస్తున్నా. మునుపటితో పోలిస్తే ఆసీస్ విజయావకాశాలు పెరుగుతాయి. మహ్మద్ షమి లేకపోవడం భారత్ బౌలింగ్ బృందంలో భారీ లోటు కనిపిస్తోంది. షమి ఫిట్‌గా ఉంటాడా? లేదా అనే ఊహాగానాలు ఆగస్టు నుంచి ఇప్పటికీ వస్తున్నాయి. ఒక టెస్టు మ్యాచ్‌లో 20 వికెట్లు తీయడం భారత్‌కు సవాలుగా భావిస్తున్నాను. ప్రస్తుతం భారత బ్యాటింగ్ బృందం బాగా ఆడుతుందని భావిస్తున్నా'' అని పాంటింగ్ పేర్కొన్నాడు.

ఆర్సీబీతో నా ప్రయాణం ఇంకా ముగియలేదు : మ్యాక్స్‌వెల్

న్యూఢిల్లీ: ఐపీఎల్ మెగా వేలానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను రిటైన్ చేసుకోలేదు. విరాట్ కోహ్లి (రూ. 21 కోట్లు), రజత్ పాటిదార్ (రూ. 11 కోట్లు), యశ్ దయాళ్ (రూ. 5 కోట్లు)ను మాత్రమే రిటైన్ చేసుకుంది. మ్యాక్స్‌వెల్‌తో పాటు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్‌ను కూడా ఆర్సీబీ అట్టిపెట్టుకోలేదు. ప్రస్తుతం బెంగళూరు ఫ్రాంఛైజీ వద్ద రూ.83 కోట్లు ఉండగా.. మూడు రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కార్డ్‌లు ఉన్నాయి. 2021 నుంచి టీమ్‌లో ఉన్న మ్యాక్స్‌వెల్‌ను బెంగళూరు రిటైన్ చేసుకోకపోవడం చాలామందిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఆర్సీబీ తనను అట్టిపెట్టుకోవడంపై మ్యాక్స్‌వెల్ తాజాగా స్పందించాడు. హెడ్‌కోచ్ ఆండీ ఫ్లవర్, ఫ్రాంఛైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ మో బోబాట్ తనతో మాట్లాడారని, రిటైన్ చేసుకోకపోవడానికి గల కారణాలను వివరించారని మ్యాక్స్‌వెల్ పేర్కొన్నాడు. ''నాకు మో బోబాట్, ఆండీ ఫ్లవర్ నాతో జూమ్ కాల్ ద్వారా మాట్లాడారు. రిటైన్ చేసుకోకపోవడానికి గల కారణాలను వారు వివరించారు. దాదాపు అరగంట పాటు మాట్లాడుకున్నాం. ఆట, జట్టు వ్యూహం, మంచి ఫలితాలు రాబట్టడానికి ఎలా ముందుకు సాగాలనుకుంటున్నారనే విషయాలపై చర్చించాం. ఆర్సీబీ తీసుకున్న నిర్ణయంతో నేను సంతోషంగా ఉన్నా. వారు తమ సిబ్బందిలో కొంతమంది మారుస్తున్నారు. ఆటగాళ్లతో చర్చించడానికి ముందు వారు దీనిని క్రమబద్ధీకరించాలి. ఆ ప్రక్రియకు కొంత సమయం పడుతుందని నేను అర్థం చేసుకున్నాను. ఆర్సీబీతో నా ప్రయాణం ముగిసిందని చెప్పను. మళ్లీ తిరిగి జట్టులోకి రావాలనుకుంటున్నాను. ఇది గొప్ప ఫ్రాంఛైజీ. అక్కడ నా సమయాన్ని నిజంగా ఆనందించాను'' అని మ్యాక్స్‌వెల్ పేర్కొన్నాడు. మ్యాక్సీ ఆర్సీబీలో కీలక ఆటగాడు. ఎన్నో మ్యాచ్‌ల్లో విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడి జట్టుకు విజయాలు అందించాడు. కానీ, గత సీజన్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపర్చాడు. 9 ఇన్నింగ్స్‌ల్లో కలిపి 52 పరుగులే చేశాడు. బెంగళూరు అతడిని ఆర్‌టీఎం కార్డ్ ఉపయోగించి తిరిగి జట్టులోకి తీసుకునే అవకాశాలు లేకపోలేదు. మెగా వేలాన్ని నవంబర్ 24, 25వ తేదీల్లో జెద్దా (సౌదీ అరేబియా)లో నిర్వహించనున్నారు. మొత్తం 1574 మంది క్రికెటర్లు వేలం కోసం పేర్లు నమోదు చేసుకున్నారు. ఇందులో 1165 మంది భారతీయులు, 409 మంది విదేశీయులు ఉన్నారు.

విరాట్ కోహ్లి.. పదేళ్ల తర్వాత టాప్20 నుంచి ఔట్

దుబాయ్: న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టులో రెండు అర్ధ సెంచరీలు చేసిన రిషభ్ పంత్ మళ్లీ ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్10లోకి దూసుకొచ్చాడు. పంత్ ఐదు స్థానాలు ఎగబాకి ఆరో స్థానంలో నిలిచాడు. కివీస్‌తో సిరీస్‌లో విరాట్ కోహ్లి కేవలం 93 పరుగులే చేసి తీవ్ర నిరాశపర్చాడు. అతడు ఎనిమిది స్థానాలు దిగజారి టాప్20 ర్యాంకింగ్స్ నుంచి బయటికి వచ్చాడు. కోహ్లి ప్రస్తుతం 22వ స్థానంలో ఉన్నాడు. 2014 డిసెంబరు తర్వాత విరాట్ టాప్20 నుంచి కిందికి పడిపోవడం ఇదే తొలిసారి. రోహిత్ శర్మ రెండు స్థానాలు దిగజారి 26వ స్థానానికి పడిపోయాడు. యశస్వి జైస్వాల్ ఒక స్థానం కోల్పోయి నాలుగో ప్లేస్‌లో నిలిచాడు. న్యూజిలాండ్‌తో ముంబయి టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 90 పరుగులు చేసిన శుభ్‌మన్ గిల్.. నాలుగు స్థానాలు మెరుగై 16వ స్థానానికి చేరుకున్నాడు. మూడో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 82 రన్స్ చేసిన న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఎనిమిది స్థానాలు ఎగబాకి ఏడో స్థానంలో నిలిచాడు. జో రూట్, కేన్ విలియమ్సన్, హ్యారీ బ్రూక్ వరుసగా మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో.. రవీంద్ర జడేజా రెండు స్థానాలు మెరుగై ఆరో స్థానంలో నిలిచాడు. అశ్విన్ ఒక స్థానం దిగజారి ఐదో స్థానానికి పడిపోయాడు. జస్ప్రీత్ బుమ్రా మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. వాషింగ్టన్ సుందర్ ఏడు స్థానాలు మెరుగై 46వ స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో కగిసో రబాడ, హేజిల్‌వుడ్ వరుసగా మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. న్యూజిలాండ్ స్పిన్నర్ అజాజ్ పటేల్ 12 స్థానాలు జంప్ చేసి 22వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో పెద్దగా మార్పులు లేవు. ఈ విభాగంలో రవీంద్ర జడేజా టాప్‌లో కొనసాగుతున్నాడు.

పుంజుకున్న జైపుర్

ప్రజానావ, హైదరాబాద్: ప్రొ కబడ్డీ సీజన్11లో జైపుర్ పింక్ పాంథర్స్ పుంజుకుంది. గత మూడు మ్యాచ్‌ల్లో ఓ టైతో పాటు రెండు ఓటములు ఎదుర్కొన్న ఈ జట్టు.. మళ్లీ విజయబాట పట్టింది. మంగళవారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన పోరులో జైపుర్ 3330తో యూపీ యోధాస్‌ను ఓడించింది. ఆరంభం నుంచి రెండు జట్లూ హోరాహోరీగా తలపడ్డాయి. విరామ సమయానికి యూపీ 1715తో ఆధిక్యంలో నిలిచింది. కానీ బ్రేక్ తర్వాత పుంజుకున్న జైపుర్ ప్రత్యర్థిని అందుకుంది. కీలక సమయంలో పాయింట్లు రాబట్టి విజయాన్ని సొంతం చేసుకుంది. నీరజ్ నర్వాల్ (9), అర్జున్ దేశ్‌వాల్ (5), రెజా (5) ఆ జట్టును గెలిపించారు. మరో మ్యాచ్‌లో యుముంబా 32-26తో దబంగ్ దిల్లీని ఓడించింది. బ్రేక్ సమయానికి 14-13తో స్వల్ప ఆధిక్యంలో నిలిచిన ముంబా.. విరామం తర్వాత జోరు ప్రదర్శించింది. ఒత్తిడిని అధిగమించి విజయాన్ని అందుకుంది.

సఫారీలతో టీ20 సిరీస్.. ఆల్‌టైమ్ రికార్డుపై
కన్నేసిన అర్ష్‌దీప్ సింగ్

న్యూఢిల్లీ: నవంబర్ 8 నుంచి సౌతాఫ్రికా, భారత్ మధ్య నాలుగు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ డర్బన్ వేదికగా జరగనుంది. ఇప్పటికే భారత జట్టు దక్షిణాఫ్రికాకు చేరుకొని ప్రాక్టీస్‌లో నిమగ్నమైంది. టీమ్ఇండియాకు సూర్యకుమార్ యాదవ్, సౌతాఫ్రికాకు మార్‌క్రమ్‌లు కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. ఈ సిరీస్‌లో భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఆల్‌టైమ్ రికార్డు సాధించే అవకాశముంది. టీ20ల్లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన రికార్డు ప్రస్తుతం భువనేశ్వర్ కుమార్ పేరిట ఉంది.

భువీ 2022లో 32 మ్యాచ్‌లు ఆడి 6.98 ఎకానమీతో 37 వికెట్లు తీశాడు. అర్ష్‌దీప్ ఈ ఏడాది ఇప్పటివరకు 14 మ్యాచ్‌లు ఆడి 7.14 ఎకానమీతో 28 వికెట్లు పడగొట్టాడు. గత టీ20 ప్రపంచకప్‌లో అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో 9 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు దక్కించుకున్నాడు. సఫారీలతో సిరీస్‌లో అర్ష్‌దీప్ 10 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు సాధిస్తే భారత్ తరఫున టీ20ల్లో ఎక్కువ వికెట్లు పడగొట్టిన బౌలర్‌గానూ రికార్డుల్లోకెక్కుతాడు. ప్రస్తుతం ఈ జాబితాలో యుజ్వేంద్ర చాహల్ (96) అగ్రస్థానంలో ఉన్నాడు.

భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, రింకు సింగ్, అభిషేక్ శర్మ, హార్దిక్ పాండ్య, రమణ్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, సంజు శాంసన్, జితేశ్ శర్మ, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, విజయ్‌కుమార్ వైశాఖ్, అర్ష్‌దీప్ సింగ్, యశ్ దయాళ్, అవేశ్ ఖాన్.

దక్షిణాఫ్రికా జట్టు: మార్‌క్రమ్ (కెప్టెన్), బార్ట్‌మన్, కొయెట్జీ, డొనోవన్ ఫెరీరా, రీజా హెండ్రిక్స్, మార్కో యాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, పాట్రిక్ క్రగర్, కేశవ్ మహరాజ్, డేవిడ్ మిల్లర్, మిలాలి ఎంపొంగ్వానా, ఎంకాబా పీటర్, రికల్టన్, సైమ్‌లేన్, సిపామ్లా, స్టబ్స్.

సౌతాఫ్రికా, భారత్ నాలుగు టీ20ల సిరీస్ షెడ్యూల్

తొలి టీ20 నవంబర్ 8 (డర్బన్)
రెండో టీ20 నవంబర్ 10 (గబెరా)
మూడో టీ20 నవంబర్ 13 (సెంచూరియన్)
నాలుగో టీ20 నవంబర్ 15 (జొహన్‌స్‌బర్గ్)

2036 ఒలింపిక్స్‌కు మేం సిద్ధం

న్యూఢిల్లీ: ప్రపంచంలో అతి పెద్ద క్రీడా సంబరమైన ఒలింపిక్స్ నిర్వహణకు ఎప్పట్నుంచో ఆసక్తితో ఉన్న భారత్.. 2036లో ఈ మెగా ఈవెంట్‌కు ఆతిథ్యమిచ్చే దిశగా తన ప్రయత్నాలను మరింత ముమ్మరం చేసింది. ఇప్పటిదాకా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)తో అనధికారికంగానే ఈ ప్రతిపాదనపై చర్చిస్తూ వచ్చిన భారత్.. ఇప్పుడు అధికారికంగా తన ఆసక్తిని వెల్లడించింది. 2036 ఒలింపిక్స్ నిర్వహణకు తమ ఆసక్తిని తెలియజేస్తూ ఐఓసీ భవిష్యత్ ఆతిథ్య కమిషన్‌కు భారత్ లేఖ ఇచ్చింది. క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం ప్రకారం అక్టోబరు 1నే ఈ లేఖను భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ).. ఐఓసీకి పంపింది. ఆర్థిక, సామాజిక ప్రగతితో పాటు దేశవ్యాప్తంగా యువత అభ్యున్నతికి ఒలింపిక్స్ మంచి అవకాశమని ఈ లేఖలో ఐఓసీ పేర్కొంది.

ప్రధాని నరేంద్ర మోదీ గత ఏడాది తొలిసారి 2036 ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యమివ్వడంపై మాట్లాడారు. అప్పట్నుంచి భారత ప్రతినిధులు ఐఓసీతో అనధికారికంగా సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. ఈ ఏడాది ఒలింపిక్స్ సందర్భంగానూ ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష నేతృత్వంలో ఓ బృందం పారిస్‌కు వెళ్లి ఐఓసీతో ఒలింపిక్స్ ఆతిథ్యంపై మాట్లాడింది. ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాక్ సైతం భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించడంపై సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తున్నాడు. భారత్ 2010లో కామన్వెల్త్ క్రీడలను ఘనంగా నిర్వహించి తన సత్తాను ప్రపంచానికి తెలియజేసింది. ఆ క్రీడలకు దిల్లీ వేదికగా నిలవగా.. ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చే అవకాశం వస్తే అహ్మదాబాద్‌ను వేదికగా ఎంచుకోవచ్చని తెలుస్తోంది. వచ్చే ఏడాది ఐఓసీ ఎన్నికలు జరగనుండగా.. ఆలోపు 2036 ఒలింపిక్స్ ఆతిథ్య దేశాన్ని ఎంపిక చేయరు.

2028 ఒలింపిక్స్‌కు లాస్ ఏంజెలెస్ (అమెరికా), 2032 క్రీడలకు బ్రిస్బేన్ (ఆస్ట్రేలియా) ఆతిథ్యమివ్వనుండగా.. 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం సౌదీ అరేబియా, ఖతార్, తుర్కియే కూడా పోటీలో ఉన్నాయి. దేశాల పోటీని తట్టుకుని ఆతిథ్య హక్కులు పొందాలంటే భారత్ గట్టి ప్రయత్నమే చేయాల్సి ఉంటుంది. అత్యున్నత క్రీడా సౌకర్యాలు కల్పిస్తామనే భరోసా ఇవ్వడంతో పాటు ఆర్థిక బలాన్ని, నిర్వహణ సామర్థ్యాన్ని చాటాల్సి ఉంటుంది. ఒలింపిక్స్ నిర్వహణపై ఇప్పటికే ఐఓఏ.. క్రీడా మంత్రిత్వ శాఖకు ఒక నివేదికను సమర్పించింది. భారత్‌కు ఆతిథ్య అవకాశం దక్కితే క్రీడల్లో యోగా, ఖోఖో, కబడ్డీ, చెస్, క్రికెట్ (టీ20)లను చేర్చేలా చూడాలని భావిస్తోంది.

''ఐఓఏలో కొన్ని అంతర్గత సమస్యలు ఉన్నప్పటికీ.. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చే విషయంలో మా నిబద్ధత స్థిరంగా ఉంది. ఐఓసీతో మేం సంప్రదింపులు సాగిస్తూనే ఉన్నాం. మన దేశం ఆతిథ్య హక్కులు సంపాదిస్తుందనే ఆశాభావంతో ఉన్నాను. గత ఏడాది ఐఓసీ సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ 2036 ఒలింపిక్స్ ఆతిథ్యంపై ప్రతిపాదన చేశారు.

అప్పట్నుంచి ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాక్‌తో మేం మాట్లాడుతూనే ఉన్నాం''

ఖెలిఫ్ లింగ వివాదం

ఆయన క్షమాపణ చెప్పాల్సిందే : ఐబీఏ అధ్యక్షుడు

పారిస్: పారిస్ ఒలింపిక్స్ స్వర్ణ విజేత ఇమేన్ ఖెలిఫ్ స్త్రీ కాదు, పురుషుడు అని ఇటీవల లీకైన వైద్య నివేదిక ద్వారా వెల్లడయింది. దీంతో ఆమె మహిళల విభాగంలో పోటీపడటంపై మరోసారి చర్చ మొదలైంది. ఓ ఫ్రెంచ్ పాత్రికేయుడు ఖెలిఫ్ వైద్య నివేదికను బయటపెట్టాడు. ఈవిషయంపై అంతర్జాతీయ బాక్సింగ్ సంస్థ (IBA) అధ్యక్షుడు ఉమర్ క్రెమ్లెవ్ మాట్లాడుతూ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అన్ని క్రీడా నిబంధనలను ఉల్లంఘించి, మహిళపై పురుషుడిని నిలబెట్టిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనికి బాధ్యత వహిస్తూ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు థామస్ బాచ్ మోకాలిపై కూర్చొని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ వేదికలపై క్రీడకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐబీఏ పోరాడుతుంటుంది. ఆమె లింగం విషయంలో ఉన్న అనుమానాల వల్ల మహిళల విభాగంలో పోటీపడకుండా అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం 2023లో ఖెలిఫ్‌పై నిషేధం విధించింది. కానీ ఒలింపిక్స్‌లో పోటీపడేందుకు ఐఓసీ ఆమెకు అనుమతి ఇచ్చింది. అది ఇచ్చిన నివేదికల ఆధారంగా ఐబీఏ సైతం మద్దతిచ్చినట్లు సమాచారం. కాగా తాజాగా ఆమెకు సంబంధించిన మెడికల్ రిపోర్ట్ బహిర్గతం అవడంతో ఐబీఏ అధ్యక్షుడు ఉమర్ క్రెమ్లెవ్ ఒలింపిక్ కమిటీపై మండిపడ్డారు. ''ఇప్పటికే ఈ వార్త అందరికీ తెలుసు. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అన్ని క్రీడా నిబంధనలను ఉల్లంఘించి, మహిళపై పురుషుడిని నిలబెట్టింది. ఇమేన్ ఖెలిఫ్ పురుషుడేనని పరీక్షలు మళ్లీ నిర్ధరించాయి. కాబట్టి థామస్ బాచ్, అతడి బృందం ప్రపంచ బాక్సింగ్ సంఘానికి, అమ్మాయిలకు మోకరిల్లి క్షమాపణ చెప్పాలని నేను వారిని డిమాండ్ చేస్తున్నాను'' అని ఉమర్ క్రెమ్లెవ్ అన్నారు. ఇమేన్ ఖెలిఫ్ పురుషుడేనని తాజాగా వైద్య నివేదిక లీక్ అవడంతో క్రీడా ప్రపంచంలో పెద్ద వివాదమే చెలరేగింది. ఆ బాక్సర్‌ను పరీక్షించిన ఫ్రెంచ్, అల్జీరియా వైద్యులు 2023లో ఈ నివేదికను రూపొందించారు. ఆ నివేదిక ప్రకారం.. ఖెలిఫ్ జననాంగాలు సరిగా అభివృద్ధి చెందలేదు. తనకు వృషణాలు ఉన్నాయి. కాకపోతే అవి బయటికి రాకుండా లోపలే ఉండిపోయాయి. ఖెలిఫ్ ఎక్స్‌వై క్రోమోజోములు కలిగిఉంది. ఆమెకు గర్భాశయం లేదని, చాలా చిన్న పురుషాంగం కూడా ఉందని నివేదిక వెల్లడించింది.

ఆ సమయంలో చనిపోతాననుకున్నా : మనీషా కొయిరాలా

నటి మనీషా కొయిరాలా తాజాగా ఓ ఇంటర్వ్యూలో క్యాన్సర్ చికిత్స రోజులను గుర్తుచేసుకున్నారు. చికిత్స తీసుకొనే సమయంలో తను అనుభవించిన నొప్పిని, భరించలేని బాధను వివరించారు. వైద్యంతో పాటు.. తన తల్లి ప్రోత్సాహం, ఆమె ఇచ్చిన ధైర్యం వల్లే ఆ మహమ్మారి నుంచి బయటపడినట్లు తెలిపారు. 2012లో మనీషా అండాశయ క్యాన్సర్ బారినపడ్డారు. మూడేళ్ల చికిత్స అనంతరం 2015లో ఆమె క్యాన్సర్‌ను జయించారు. ఈవిషయంపై ఆమె మాట్లాడుతూ.. 'క్యాన్సర్‌కు చికిత్స తీసుకున్న రోజులు నాకు ఇంకా గుర్తున్నాయి. అప్పుడు భరించలేని బాధ, నొప్పిని అనుభవించాను. అవే నాకు చివరి రోజులనుకున్నా. ఎలాంటి లక్షణాలు లేకుండా చివరిదశలో ఉన్నప్పుడు ఈ మహమ్మారి నాలో ఉందని తెలిసింది. మొదట అందరిలాగే భయపడ్డాను. చనిపోతాననుకున్నా. న్యూయార్క్‌లో ఉన్న గొప్ప వైద్యులు నాకు చికిత్స అందించారు. ఆరు నెలలు అక్కడే ఉన్నాను. 11 గంటలు ఆపరేషన్ చేశారు. కీమో థెరపీ గురించి నా కుటుంబానికి కూడా వైద్యులు వివరించారు. వైద్యం కొనసాగుతున్న సమయంలో అమ్మ నాకోసం ఎన్నో పూజలు చేసింది. మహా మృత్యుంజయ హోమాలు జరిపించింది. 'మనీషా, నీకు ఏం కాదు.. ధైర్యంగా ఉండు' అంటూ అమ్మ నిరంతరం నన్ను ప్రోత్సహించేది. ఆమె ఇచ్చిన ధైర్యంతోనే నేను ఆ మహమ్మారిని జయించాను. ఈ జీవితం నాకు దేవుడిచ్చిన రెండో అవకాశం' అని మనీషా ఆ రోజులను గుర్తుచేసుకున్నారు.

అల్లు అర్జున్ 'పుష్ప 2' ఆల్‌టైమ్ రికార్డు..

అల్లు అర్జున్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా సినీప్రియులు ఎదురుచూస్తున్న చిత్రం 'పుష్ప: ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఒకరోజు ముందే డిసెంబర్ 4న ఓవర్సీస్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే పలు రికార్డులను సొంతం చేసుకున్న ఈ చిత్రం తాజాగా మరో ఘనత సాధించింది. ఈ హీరో కెరీర్‌లోనే ఆల్‌టైమ్ రికార్డును సొంతం చేసుకుంది. అల్లు అర్జున్‌కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్న విషయం తెలిసిందే. డిసెంబర్4న 'పుష్ప 2' ఓవర్సీస్‌లో రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా దీని ప్రీసేల్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ రికార్డు స్థాయిలో అమ్ముడయ్యాయి. అత్యంత వేగంగా 15వేల టికెట్స్ అమ్ముడైనట్లు చిత్ర బృందం తెలిపింది. భారతీయ చిత్రానికి అమెరికాలో ఇంత వేగంగా ఈ స్థాయిలో టికెట్స్ బుక్ కావడం ఇదే తొలిసారి అని పేర్కొంది. ఈవిషయాన్ని తెలుపుతూ ప్రత్యేక పోస్టర్ విడుదల చేసింది. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబరపడుతున్నారు. విడుదలకు ముందే ఇన్ని రికార్డులు నమోదు చేస్తుంటే.. రిలీజ్ తర్వాత మరిన్ని రికార్డులు ఖాయమని భావిస్తున్నారు.

బుల్లెట్ లాంటి రీటా

డాన్ కాదు... పోలీస్ కాదు... కానీ చేతిలో మాత్రం రివాల్వర్. బుల్లెట్‌లాంటి ఆ అమ్మాయి పేరు రీటా. మరి ఆమె ఎవరు? గన్ ఎందుకు చేతపట్టిందనేది తెలియాలంటే 'రివాల్వర్ రీటా' చూడాల్సిందే. కీర్తి సురేశ్ ప్రధాన పాత్రధారిగా జేకే చంద్రు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సుధన్ సుందరం, జగదీశ్ పళనిస్వామి నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని హాస్య మూవీస్ పతాకంపై రాజేశ్ దండా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. ఆన్ ది వే... అంటూ రీటా పాత్రలో ఊరించింది కీర్తిసురేశ్. యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో కూడిన కథతో ఈ చిత్రం రూపొందుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా చిత్రాన్ని విడుదల చేస్తామని రాజేశ్ దండా ఓ ప్రకటనలో తెలిపారు. రాధికా శరత్‌కుమార్, రెడిన్ కింగ్‌స్లే తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: సీన్ రోల్డాన్.

ప్రభాస్ 'స్పిరిట్' షూటింగ్ అప్‌డేట్.. ప్రారంభం ఎప్పుడంటే!

ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న చిత్రం 'స్పిరిట్'. పోలీస్ డ్రామాగా ఇది రానుంది. ఇటీవలే దీని మ్యూజిక్ సిటింగ్స్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. తాజాగా నిర్మాత భూషణ్‌కుమార్ 'భూల్ భూలయ్యా 3' ప్రమోషన్ ఇంటర్వ్యూలో 'స్పిరిట్' షూటింగ్ గురించి మాట్లాడారు. 'మేము ప్రస్తుతం 'స్పిరిట్' పనుల్లో బిజీగా ఉన్నాం. అందులోని నటీనటుల ఎంపిక ఇంకా ఖారారు కాలేదు. త్వరలోనే ఈ ప్రక్రియ ప్రారంభిస్తాం. దీని తర్వాత షూటింగ్ పనులు మొదలుపెడతాం. డిసెంబర్ చివరిలో చిత్రీకరణ మొదలు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఆ తర్వాత ఆరు నెలల గ్యాప్ ఉంటుంది. వెంటనే సందీప్ వంగా 'యానిమల్ పార్క్'ను మొదలుపెడతారు' అని చెప్పారు. దీంతో త్వరలోనే 'స్పిరిట్' అప్‌డేట్‌లు వరుసగా వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. తాజాగా దీపావళి రోజు ఈ సినిమా మ్యూజిక్ పనులు మొదలయ్యాయని చిత్రబృందం తెలిపింది. ఈమేరకు చిత్ర సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. హర్షవర్ధన్, సందీప్ ట్యూన్స్ ఎంజాయ్ చేస్తూ కనిపించిన ఆ ఫొటో సోషల్ మీడియాలో వైరలైన విషయం తెలిసిందే.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657